KR TV
మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati
సంపుటి:1 సంచిక:13 శుక్రవారం, డిసెంబర్ 13, 2024 ఎడిటర్ : సందెపల్లి క్రాంతికుమార్ పేజీలు : 8 వెల : 3 రూ/-

## నేటి మాట

ప్రపంచాన్ని మార్చే
ఆయుధం
చదువు ఒక్కటే
- నెల్సన్ మండేలా



# ఉచిత ప్రభుత్వం విద్య, వైద్యం
# ప్రైవేటీకరణతో పేదల దోపిడి

- ప్రభుత్వ పాఠశాలలు పూర్వపు గౌరవం, నమ్మకం కోల్పోయాయి
- సరైన సదుపాయాల లేమి, సిబ్బంది కొరతవంటి సమస్యలు
- నీరుగారుతున్న విద్య హక్కు చట్టం
- ఉచిత వైద్యం కూడా మిలియన్ డాలర్ల ప్రశ్నే
- సమస్యల నిలయంగా ప్రభుత్వ ఆసుపత్రులు
- ప్రైవేట్ రంగాలను ప్రోత్సహించడంలో ప్రభుత్వాల ఉత్సాహం
- అధిక ఫీజులతో ప్రజల నడ్డి విరుస్తున్న ప్రైవేట్ స్కూళ్లు
- ఆర్థికంగా దోచుకుంటున్న ప్రైవేటు ఆస్పత్రులు

**ప్రజల అభ్యున్నతి కోసం ఉచిత విద్య, వైద్యం కీలకమైన అంశాలు. ప్రజల సంక్షేమానికి ముఖ్యమైన ఈ రంగాలను ప్రైవేటీకరణతో నీరుగార్చి, పేదలపై భారాన్ని మోపడం గమనార్హం. ప్రభుత్వాలు ప్రైవేట్ రంగాలను ప్రోత్సహిస్తూ, ప్రజల పేదరికాన్ని, అజ్ఞానాన్ని డబ్బు ఆదాయంగా మార్చుకుంటున్నాయి. ప్రైవేటు స్కూళ్లు, ఆస్పత్రులపై ఆధారపడే పరిస్థితిని సృష్టించడం ద్వారా సామాన్యులకు న్యాయం చేయలేకపోతున్నాయి.**

**(క్రాంతి న్యూస్ ప్రత్యేక కథనం)**



ప్రజల అభ్యున్నతి కోసం ఉచిత విద్య, వైద్యం కీలకమైన అంశాలు. కానీ, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఈ కీలక రంగాల పట్ల నిర్లక్ష్యం చూపడం ఆందోళనకర అంశంగా మారింది. ప్రభుత్వాలు ఉచిత విద్య, వైద్యం అందించాలనే నినాదం తలపెట్టినా, ఆ దిశగా గమనం చేయడంలో విఫలమవుతున్నాయి. ప్రజల సంక్షేమానికి ముఖ్యమైన ఈ రంగాలను ప్రైవేటీకరణతో నీరుగార్చి, పేదలపై భారాన్ని మోపడం గమనార్హం. ప్రభుత్వాలు ప్రైవేట్ రంగాలను ప్రోత్సహిస్తూ, ప్రజల పేదరికాన్ని, అజ్ఞానాన్ని డబ్బు ఆదాయంగా మార్చుకుంటున్నాయి. ప్రైవేటు స్కూళ్లు, ఆస్పత్రులపై ఆధారపడే పరిస్థితిని సృష్టించడం ద్వారా సామాన్యులకు న్యాయం చేయలేకపోతున్నాయి.

'అధికారంలోకి రాగానే ఉచిత విద్య, వైద్యం అందిస్తాం.' ప్రతి సమావేశంలోనూ రాజకీయ నాయకులు ఇచ్చే హామీ. హామీ సరే.. మరి దీనిని ఎలా అమలు చేస్తారో విడమరిచి చెప్పేందుకు ఏ పార్టీ సిద్ధంగా ఉండదు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అన్నింటిలో విద్య ఉచితంగానే అందుతున్నది. ఆలస్యమవుతున్నా.. ఫీజు రీయింబర్సుమెంట్, స్కాలర్‌షిప్ లాంటి పథకాలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రస్తుతం తల్లిదండ్రులు ఛాయిస్ ప్రకారమే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను ఎంపిక చేసుకుంటున్నారు. టీచర్ల కొరత, సౌకర్యాల లేమి అంశాలను పరిగణనలోకి తీసుకోకుంటే ఉచిత విద్య కావాలనుకున్న వాళ్లు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించుకునే వీలుంది. అయితే పూర్తిస్తాయిగా ఉచిత విద్య హామీ అమలు జరగడం లేదు అన్నది జగమెరిగిన సత్యం?

ఎందుకు అని కారణాలు ఒక్కసారి విశ్లేషిస్తే ప్రభుత్వ పాఠశాలలు పూర్వపు గౌరవం, నమ్మకం కోల్పోయాయి. సరైన సదుపాయాల లేమి, సిబ్బంది కొరతవంటి సమస్యల వల్ల ప్రజలు ప్రైవేటు రంగాల వైపు మరలుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలలో సరైన వసతుల లేమి, ఉపాధ్యాయుల కొరత, పాఠశాల భవనాల పాడుబడిపోతున్న పరిస్థితి విద్యార్థుల సంఖ్యను తగ్గిస్తోంది. ఈ పరిస్థితిని సరిదిద్దాల్సిన చోట ప్రభుత్వాలు ప్రైవేటు పాఠశాలలకు సహకారం అందిస్తూ, వాటి ప్రాధాన్యాన్ని పెంచుతున్నాయి. అధిక ఫీజులు చెల్లించలేని పేదవర్గాలు విద్యా హక్కు కోల్పోతున్నాయి.

ప్రతి పౌరుడి హక్కుగా భావించబడిన విద్య అందరికీ సమానంగా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఈ ఉద్దేశంతోనే భారతదేశంలో "విద్య హక్కు చట్టం" అమలులోకి వచ్చింది. స్వాతంత్ర్యానంతరం, భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 45 ద్వారా 6-14 ఏళ్ల పిల్లలకు ఉచిత మరియు బలవంతపు విద్యను అందించడానికి నిబంధనలు చేయబడ్డాయి. కానీ, ఇది ఒక లక్ష్యంగా మాత్రమే ఉండి, అమలుకు సంబంధించి ప్రత్యేక చట్టాలు లేకపోవడం వల్ల సరైన ఫలితాలు సాధ్యం కాలేదు. 2002లో, రాజ్యాంగ 86వ సవరణ ద్వారా విద్యను ఆర్టికల్ 21-%ూ% కింద ఒక మౌలిక హక్కుగా గుర్తించారు. దీనివల్ల ప్రతి 6-14

2లో..



మంత్రివర్గ విస్తరణపై హైమాండ్‌దే నిర్ణయం : మల్లు భట్టి విక్రమార్క

3లో..



కేసీఆర్ నాయకత్వంలోనే బయ్యారం ఉద్యమం: కవిత

3లో..

## అమానవీయ ఘటన
## లగచర్ల రైతుకు సంకెళ్లు



సంగారెడ్డి, క్రాంతి న్యూస్: ఫార్మాసిటీపై ఆందోళన చేపట్టిన గిరిజన రైతులపై కేసు నమోదు చేసిన పోలీసులు మరోసారి వారిని అవమానించేలా దారుణానికి పాల్పడ్డారు. అధికారులపై దాడులకు పాల్పడ్డారన్న ఆరోపణలతో లగచర్లకు చెందిన రైతు హీర్యానాయక్‌తో పాటు మరికొందరు రైతులను అరెస్టు చేసి జైలుకు తరలించిన విషయం తెలిసిందే.. కాగా హీర్యానాయక్‌కు గురువారం గుండె సమస్య తలెత్తడంతో అతడికి సంకెళ్ళ తోనే జైలు సిబ్బంది సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకెళ్లి 2డీ ఈకో టెస్ట్ చేయించారు. సంకెళ్లు వేసి తీసుకురావడం సరికాదని గతంలో న్యాయస్థానాలు హెచ్చరించినా కూడా పోలీసులు పట్టించుకోకుండా

2లో..

## ఆర్‌ఆర్‌ఆర్ సాంకేతిక,ఆర్థిక
## అనుమతులు ఇప్పించండి


### కేంద్రమంత్రి గడ్కరీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

**ఆర్‌ఆర్‌ఆర్‌కి అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులు వెంటనే ఇవ్వాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో గురువారం రాత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. 2017లోనే ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగాన్ని 161ఏఏ జాతీయ రహదారిగా ప్రకటించారని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. ఇప్పటికే ఈ రహదారి నిర్మాణానికి అవసరమయ్యే భూమిలో 94 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు.**



**క్రాంతి న్యూస్:** ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగానికి (159కి.మీ.) దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన శ్రీశైలం క్షేత్రాన్ని హైదరాబాద్‌తో అనుసంధానించే ఎన్.హెచ్-765లో 125 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారుల ప్రమాణాలతో ఉందని, మిగిలిన 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అటవీ, పర్యావరణ శాఖ నిబంధనల ఫలితంగా ఆ మేరకు రహదారి అభివృద్ధికి ఆటంకంగా ఉందని, కేవలం పగటి వేళలో మాత్రమే రాకపోకలు సాగించాల్సి వస్తోందని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని, ఇందుకు 2024-25 బడ్జెట్‌లో నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా మధ్య 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని ముఖ్యమంత్రి వివరించారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య నగరాలైన హైదరాబాద్-విజయవాడ (ఎన్.హెచ్-65) రహదారిని 6 వరుసలుగా విస్తరించే పనుల డీపీఆర్‌ను త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈ రహదారి విస్తరణ పనుల పూర్తయితే ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన వారమవుతామని చెప్పారు. తెలంగాణలోని రెండో పెద్ద నగరమైన వరంగల్ దక్షిణ భాగం బైపాస్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రి గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్‌ను అనుసంధానించే ఎన్‌హెచ్-63 (16) వరంగల్, హన్మకొండ నగరాల మధ్యగా వెళుతోందని.. ఈ రహదారిని నగరం వెలుపల నుంచి

2లో..



ఓటర్లను ఆకర్షించేందుకు ఆప్‌ఆద్మీపార్టీ హామీల వర్షం


3లో..

## మహిళా ప్రజాప్రతినిధులకు ఇస్తున్న గౌరవం ఇదేనా..
## కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్‌రావు ఆగ్రహం



**హైదరాబాద్ క్రాంతి న్యూస్:** ఫుడ్ పాయిజన్‌తో ఆస్పత్రి పాలైన వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన బాలికలను పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్‌లను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వ పాఠశాలలు గురుకులాల్లో ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే మీకు చీమకుట్టినట్లయినా లేకపోవడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హరీశ్‌రావు విమర్శించారు. ఏడాదికాలంగా గురుకుల వ్యవస్థ, విద్యావ్యవస్థ కుప్పకూలుతున్న మీరు పట్టించుకోరు, ప్రశ్నించిన

2లో..



## ఛతీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..
12మంది మావోయిస్టులు మృతి

3లో..



# పడిపోయిన ఆదాయం, ఆందోళనలో ప్రభుత్వం

## ఆదాయం పెంచుకునే మార్గాలపై ఫోకస్

**హైదరాబాద్** పవర్‌లోకి వచ్చి ఏడాది గడిచిపోతోంది. వన్ ఇయర్ సెలబ్రేషన్స్ కూడా గ్రాండ్‌గా జరిగిపోయాయ్. ఇక మిగిలి ఉంది మిగతా హామీలే. ఆలోచించడానికేం లేదు. పాలనను పరుగులు పెట్టించాల్సిందే. ఆరు గ్యారెంటీల్లో మిగిలిన హామీలను అమలు చేయడంతో పాటు అభివృద్ధి..సంక్షేమంలో దూసుకెళ్లాల్సిందేనని ప్లాన్ చేస్తున్నారట సీఎం రేవంత్. ప్రభుత్వ ఆదాయం మీద ఫోకస్ పెట్టారట. సర్కార్ ఖజానా కళకళలాడే మార్గాలేంటో రిపోర్ట్ రెడీ చేయాలని అధికారులను ఆదేశించారట. ఆదాయం పెంచుకునేందుకు సర్కార్ ఏం చేయబోతోంది.? రెండో ఏడాదిలో ఇక దూకుడేనా.?

**ఆదాయం పెంచుకునే మార్గాలపై ప్రణాళికలు రెడీ చేయాలని ఆదేశం..**


తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టింది. చెప్పిన వాటిలో కొన్ని చేశారు. ఇంకా కొన్ని అమలు చేయాల్సి ఉంది.

ఇక సెకండ్ ఇయర్‌లో ఆ హామీలన్నీ నెరవేర్చే యోచనలో ఉన్నారట సీఎం రేవంత్. పాలనను పరుగులు పెట్టించాలని ప్లాన్ చేస్తున్నారట. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం కావాల్సిన నిధులపై ఫోకస్ పెట్టారట. ఆదాయం పెంచుకునే మార్గాలపై ప్రణాళికలు రెడీ చేయాలని అధికారులను ఆదేశించారట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

**పడిపోయిన ఆదాయం, ఆందోళనలో ప్రభుత్వం..**

కొన్నాళ్లుగా ప్రభుత్వ ఆదాయం అంచనాలకు తగ్గట్లుగా రావడం లేదట. పైగా క్రమక్రమంగా ఆదాయం తగ్గిపోతోందని ప్రచారం జరుగుతోంది. ఇదే ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డిని ఆందోళనకు గురి చేస్తోందట. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 6 నెలల్లో 42వేల కోట్ల ఆదాయం వస్తుందని అంచనాలు పెట్టుకోగా.. 4వేల 719 కోట్ల వరకు ఆదాయం తగ్గిందట. ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో మద్యంపై అమ్మకపు పన్ను 8వేల 79 కోట్లు వస్తాయని టార్గెట్ పెట్టుకుంటే 31 కోట్లు పెరిగి 8వేల 110 కోట్లు వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ వరకు జీఎస్టీ లక్ష్యం 24వేల 906 కోట్లు కాగా..ఏకంగా 4వేల 86 కోట్ల ఆదాయం తగ్గిందట. మద్యం అమ్మకాలపై తప్ప జీఎస్టీ,

2లో..



## ప్రకటనలు కాదు
కావాల్సింది.. పథకాలు

3లో..

# ఉచిత ప్రభుత్వం విద్య, వైద్యం ప్రైవేటీకరణతో పేదల దోపిడి

సంవత్సరాల పిల్లలకు ఉచిత మరియు అనివార్య విద్య హక్కుగా మారింది. దీనిని అనుసరించి, 2009లో విద్య హక్కు చట్టం రూపొందించబడింది, 2010 ఏప్రిల్ 1 నుంచి ఇది అమలులోకి వచ్చింది. 6-14 ఏళ్ల పిల్లలకు విద్యను ఉచితంగా అందించడమే ఈ చట్టం ప్రధాన లక్ష్యం. ప్రతి ప్రైవేట్ పాఠశాల తమ సీట్లలో 25% పేద మరియు బలహీన వర్గాల పిల్లల కోసం కేటాయించాలి. పాఠశాలలో బోధనా సిబ్బంది సరిపడా సంఖ్య, శుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులను కల్పించాలి. ఉపాధ్యాయులకు సరైన శిక్షణ, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి. 6-14 ఏళ్ల పిల్లలను పాఠశాలలో ప్రవేశం నుంచి ఎవరూ నిరాకరించరాదు. ఇలాంటి వాటితో చట్టం చేసిన ఫలతాలు మాత్రం శూన్యం. కారణాలు అనేకం. విద్య హక్కు చట్టం అమలులో అనేక సవాళ్లు ఉన్నాయి. పాఠశాలలు మౌలిక వసతులు కల్పించడంలో వెనుకబడి ఉండడం, ఉపాధ్యాయుల కొరత, ప్రైవేట్ పాఠశాలల నిర్లక్ష్యం వంటి సమస్యలు ఇంకా పరిష్కారం కావాల్సి ఉంది. కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో పిల్లలు ఇంకా విద్యకు దూరంగా ఉన్నారు. అదనంగా, బడ్జెట్ తక్కువగా ఉండటం, రాజకీయం ప్రభావం వంటి అంశాలు చట్ట అమలులో ఆటంకంగా నిలుస్తున్నాయి. ప్రస్తుతం మనం చూస్తున్నాం గురుకుల, కస్తూర్బా లాంటి రెసిడెన్షియల్ ప్రభుత్వ హాస్టల్ లలో చాలా వరకు ఫుడ్ పాయిసన్ జరిగి విద్యార్థులు హాస్పిటల్ పాలవుతున్నారు. మొనటికి మొన్న ఒక విద్యార్థి మరణించారు కూడా. రోజుకో ఒకటి చొప్పున ఇలాంటి సంఘటనలు జరిగినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టుకూడా లేదు. ఒక సంఘటన జరిగినప్పుడు, వెంటనే ప్రభుత్వం మరో సంఘటన జరగకుండా చర్యలు చేపట్టాలి. కానీ కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితమవుతుంది. పైగా ఇవ్వన్నీ ప్రతిపక్షాల కుట్ర అంటూ నెపం ప్రతిపక్షాల మీద వేసి తప్పించుకోవాలని చూస్తుంది. ఫుడ్ పాయిసన్ సంఘటనలే కాదు, హాస్టల్ లలో పాములు కూడా వచ్చి విద్యార్థుల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. మరో బాధకమైన సంఘటన ప్రభుత్వ హాస్టల్ లకు సరైన సొంత భవనాలు లేవు. అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. వాటికి 10 నెలలుగా అద్దె చెల్లించక పోవడంతో ఆ భవన యజమానులు వాటికి తాళాలు వేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు రోడ్ల మీద నిలచునే పరిస్థితి వచ్చింది. ఈ ఒక్క సంఘటన చాలు ప్రభుత్వాలు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నాయో తెలియజెప్పడానికి. లక్షలు లక్షలు జీతాలు తీసుకుంటున్న ఉపాధ్యాయులు కానీ వార్డెన్ లు కానీ హాస్టల్ లో ఉండాలి అన్న రూల్ ని అతిక్రమించి స్థానికంగా ఉండడం లేదు దాని వలన కింద స్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

### వైద్యం

ఉచిత వైద్యం కూడా మిలియన్ డాలర్ల ప్రశ్నే. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులు, పీహెచ్?సీలు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వైద్యం ఉచితంగానే అందిస్తున్నాం అని ప్రభుత్వాలు చెప్తున్నాయి. ఆరోగ్యశ్రీ ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు, సెమీ గవర్నమెంట్ హాస్పిటల్స్ లోనూ ఉచిత వైద్య సదుపాయం కలిపిస్తున్నామని డబ్బాలు కొట్టుకుంటున్నారు. అంతేకాకుండా అత్యవసర సమయాల్లో ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకొని సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంటే 50 నుంచి 70 శాతం బిల్లును ప్రభుత్వం సంబంధిత వ్యక్తులకు చెల్లిస్తున్నాము అని ప్రభుత్వంలో ఉన్న పెద్దలు చెపుతున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం అవేమీ నిజమైన పేదలకు అందడం లేదు అన్నది జగమెరిగిన సత్యం. ప్రభుత్వ ఆస్పత్రులలో సరైన సదుపాయాలు, మందులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని హాస్పిటల్ లో అయితే కరెంట్ లేక సెల్ ఫోన్ వెళుతురులో ఆపరేషన్ లు చేసిన వార్తలు కూడా ఉన్నాయి. అలాగే రోగులను ఎలుకలు కొరికాయి అన్న అవాంఛనీయమైన సంఘటనలు చూసి మనసు చలించి పోయింది.

ఈ లాంటి ఘటనలకు భాద్యులు ఎవరు? కనీసం ఆ సంఘటనలు జరిగిన హాస్పిటల్ లలో ఉన్న అధికారుల మీద చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇక ఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంటే 50 నుంచి 70 శాతం బిల్లును చెల్లిస్తున్నాము అన్నది శుద్ధ అబద్ధం. అవి కేవలం అధికారంలో ఉన్న పార్టీ కార్యకర్తలకు మాత్రమే దక్కుతున్నాయి తప్ప, నిజమైన పేదలకు అందడం లేదు. ప్రైవేట్ రంగాలను ప్రోత్సహించడంలో ప్రభుత్వాల ఉత్సాహం ప్రజల ఆరోగ్యానికీ, విద్యానికీ వ్యతిరేకంగా మారింది. ప్రైవేట్ స్కూళ్లు అధిక ఫీజులతో ప్రజలను నడిపిస్తుండగా, ప్రైవేటు ఆస్పత్రులు ఆర్థికంగా దోచుకుంటున్నాయి. ప్రభుత్వ రంగాలను బలోపేతం చేయకుండా, ప్రైవేట్ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడం ఒక ప్రమాదకరమైన దిశ. ఇది ప్రజల మౌలిక హక్కులను హరించే ప్రయత్నంగా నిలుస్తుంది. సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని పరిరక్షించడానికి ప్రభుత్వ రంగాలను బలపరచడం అత్యవసరం. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ, ప్రభుత్వాలు ప్రజల సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలి.

# ఆర్ఆర్ఆర్ సాంకేతిక,ఆర్థిక అనుమతులు ఇప్పించండి

నాలుగు చోట్ల కలుపుతూ బైపాస్ మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పర్వత్ మాల ప్రాజెక్ట్ లో యాదాద్రి దేవాలయం, నల్గొండ పట్టణంలోని హనుమాన్ కొండ, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద రోప్ వే లను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరి, కృష్ణా నదులపై గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్న ప్రాంతాల్లో.. ప్రజా రవాణాకు ఇబ్బందిగా ఉన్న 10 చోట్ల పాంటూన్ బ్రిడ్జిలు మంజూరు చేయాలని, నల్గొండ జిల్లాల్లో ఎన్.హెచ్-65 పక్కన 67 ఎకరాల ప్రభుత్వ భూమిలో ట్రాన్స్‌పోర్టు ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. .

# మహిళా ప్రజాప్రతినిధులకు ఇస్తున్న గౌరవం ఇదేనా..
## కాంగ్రెస్ సర్కార్‌పై హరీశ్‌రావు ఆగ్రహం

ప్రతిపక్షాన్ని అడ్డుకుంటరు. అరెస్టులు చేస్తారని మండిపడ్డారు. సో కాల్డ్ ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ప్రజా ప్రతినిధులకు ఇస్తున్న గౌరవం ఇదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం ఫుడ్ పాయిజన్‌తో 30 మంది విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే విద్యార్థినులను తాండూ రు ప్రభుత్వ దవాఖానకు తరలించి, వైద్యం అందించారు. తాండూరులోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 3 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న సుమారు 180 మంది విద్యార్థినులు ఉన్నారు. మంగళవారం ఉదయం 7.30 గంటలకు పాఠశాలలో అల్పాహారం కింద కిచిడీ తిన్నారు. 9.30 గంటల ప్రాంతంలో ఎనిమిదో తరగతి చదువుతున్న పలువురు విద్యార్థినులు ఒక్కసారిగా కడుపునొప్పి అంటూ రోదించడం మొదలుపెట్టారు. వెంటనే వారిని ప్రభుత్వ దవాఖానకు తరలించి, తల్లిదండ్రులకు సమాచారం అందించారు. దవాఖానలో చేరిన ఎనిమిదో తరగతి విద్యార్థినులు గీత, గూలిబాయి, శైలజ, శ్రావణికి వైద్యులు చికిత్స అందించారు. ఫుడ్ పాయిజన్ కారణంగానే వారికి కడుపునొప్పి వచ్చినట్టుగా వైద్యులు వెల్లడించారు.

# పడిపోయిన ఆదాయం, ఆందోళనలో ప్రభుత్వం

పెట్రోలియంపై అమ్మకపు పన్ను, వృత్తి పన్ను వంటి ఆదాయాలు పడిపోవడంతో ప్రభుత్వం ఆందోళన చెందుతోందట.

### నిధుల సేకరణ, ఆదాయ పెంపు మార్గాలపై రేవంత్ సర్కార్ దృష్టి..

ప్రభుత్వం ముందు చాలా సవాళ్లు ఉన్న నేపథ్యంలో నిధుల సేకరణ, ఆదాయ పెంపు మార్గాలపై రేవంత్ సర్కార్ దృష్టి పెట్టింది. అదనంగా పన్నులు పెంచకుండా ప్రభుత్వ రాబడిని పెంచుకునేందుకు అవకాశాలను పరిశీలించాలని అన్ని శాఖలను ఆదేశించినట్లు తెలుస్తోంది. రాజస్థాన్ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్..తాను వచ్చేసరికి ఏయే శాఖల ద్వారా ఎంత వరకు ఆదాయం సమకూర్చుకోవచ్చో, నిధుల సేకరణకు ఉన్న అవకాశాలేంటో ప్రణాళికలు సిద్ధం చేసి పెట్టి ఉంచాలని సూచించినట్లు సమాచారం. రెండో ఏడాదిలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో పాలనను పరుగులు పెట్టించి, తన మార్క్‌ను చూపించాలని భావిస్తున్న సీఎం రేవంత్..అందుకు కావాల్సిన నిధులపైనే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఆదాయ సమీకరణపై అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెబుతున్నారు.

# మంత్రివర్గ విస్తరణపై హైమాండ్‌దే నిర్ణయం : మల్లు భట్టి విక్రమార్క

**ఢిల్లీ :** మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు మల్లు భట్టి విక్రమార్క గురువారం ఢిల్లీలో అల్పాహారం ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఢిల్లీలో ఈరోజు రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు. హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టం చేశారు. ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని అన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు వడ్డీ కట్టామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందనిమల్లు భట్టి విక్రమార్కతెలిపారు. తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డమని అన్నారు. పదేళ్ల తర్వాత హాస్టళ్లకు ఇచ్చే డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డిసెంబర్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలన తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# అమానవీయ ఘటన లగచర్ల రైతుకు సంకెళ్లు

హీర్యానాయక్‌కు సంకెళ్లు వేయడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై బీఆర్ఎస్ భగ్గుమంది. ప్రభుత్వంపై ఫైర్ అయ్యింది. రారాజు, చక్రవర్తిలా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నెల కిందట ప్రభుత్వంపై లగచర్ల రైతులు తిరగబడ్డారన్న కేటీఆర్.. తమ నిరసనను రైతులు గట్టిగా వినిపించారని వ్యాఖ్యానించారు. తనపై ఎలాంటి దాడి జరగలేదని కలెక్టర్ స్వయంగా చెప్పారని.. అయినా రైతులతో పాటు పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రైతన్నకు సంకెళ్లు వేయడం దారుణం: కేటీఆర్

లగచర్ల గిరిజన రైతులకు బేడీలు వేయడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ గుండె నొప్పి వచ్చిన రైతన్నకు సంకెళ్లు వేయడం దారుణమని , రేవంత్ రెడ్డి క్రూరమనస్తత్వానికి నిదర్శనమని ఆరోపించారు. హీర్యా నాయక్ కి గుండెల్లో నొప్పి వస్తే వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబ సభ్యులకు, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. సకాలంలో ఆసుపత్రికి తరలించకుండా అమానవీయంగా వ్యవహరించిందని విమర్శించారు. గురువారం ఉదయం రెండోసారి మళ్లీ గుండెపోటు రావడంతో అతడిని సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకువెళ్లారని పేర్కొన్నారు. ఆయనతో పాటు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం కూడా తీవ్రమైన ఇబ్బందుల్లో ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. నాయకుడు పట్నం నరేందర్ రెడ్డి కి అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయని వెల్లడించారు. గుండెపోటు వచ్చిన రైతుకు ప్రభుత్వం స్ట్రెచర్ మీదనో, అంబులెన్స్ మీదనో తీసుకురావాల్సి ఉండగా బేడీలు వేసి తీసుకురావడం శోచనీయమని అన్నారు. రాజ్యాంగంలోని 14, 16, 19 ఆర్టికల్స్ ప్రకారం వారి హక్కులను హరించడమే నని స్పష్టం చేశారు. నూతన క్రిమినల్ చట్టం బిఎన్ఎస్ఎస్ ప్రకారం కూడా, పోలీస్ మాన్యువల్స్, జైల్ మాన్యువల్స్ ప్రకారం అండర్ ట్రయల్స్ ఖైదీల హక్కులను హరించడమేనని వెల్లడించారు.

### గవర్నర్ విచారణకు ఆదేశించాలి

రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించాలని కోరారు. రాష్ట్ర గవర్నర్ ఈ అంశం లోని తగిన విచారణకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి జైపూర్‌లో విందులు, వినోదాలలో జల్సాలు చేసుకుంటూ చిందులు చేసుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణ గిరిజన రైతులు మాత్రం జైళ్లలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని తెలిపారు. రాహుల్ గాంధీకి నిజంగానే హృదయం ఉంటే, గిరిజనుల పట్ల ప్రేమ ఉంటే రైతులపై పెట్టిన కేసులు రద్దు చేయాలని ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి చేతకాకుంటే జైలులో ఉన్న లగచర్ల రైతులకు అవసరమైన వైద్య సహకారాన్ని, సహాయన్ని పార్టీ తరఫున అందిస్తామని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మానవత్వంతో వ్యవహరించాలని, భేషజాలకు పోకుండా గిరిజనులపై పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకొని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తనపై ఎలాంటి దాడి జరగలేదని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ చెప్పినా కూడా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత ప్రతిష్టగా తీసుకొని వారిపై కేసులు పెట్టించడం అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. అదానీకోసం, అల్లుడి కోసం భూములు గుంజుకుంటామంటే ఇవ్వకపోవడమే రైతన్నలు చేసిన ఏకైక తప్పు అని అన్నారు. రేవంత్ రెడ్డి భూదాహం, అహంకారం వల్లే 20 రోజులుగా రైతులు జైళ్లలో మగ్గుతున్నారని వాపోయారు. 'రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. నెల రోజులుగా 40 మంది జైలులో మగ్గుతున్నారు. జైలులో ఉన్న రైతుకు నిన్న గుండె నొప్పి వచ్చింది. ఈ విషయం బయటకు రాకుండా ప్రభుత్వం యత్నిస్తోంది. కుటుంబ సభ్యులకు కూడా తెలియజేయలేదు. గుండెనొప్పి వచ్చిన వ్యక్తికి.. బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకురావడం దారుణం' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

### రైతు హీర్యా నాయక్ ఉగ్రవాదా..? లేక దోపిడీ దొంగనా.. హరీశ్‌రావు

'దేశానికి అన్నం పెట్టే రైతన్న చేతికి బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. అనారోగ్యంతో బాధపడుతున్న లగచర్ల రైతుకు బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకువెళ్లడం హేయమైన చర్య. ఇంత కంటే దారుణం ఏముంటుంది. రైతు హీర్యా నాయక్ ఉగ్రవాదా..? లేక దోపిడీ దొంగనా..? రైతుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నారు. వాళ్ల భూములు గుంజుకుంటారు. తిరగబడితే అరెస్టులు చేస్తారు. వాళ్ళను ఉగ్రవాదులుగా భావిస్తూ అత్యంత క్రూరంగా వ్యవహరిస్తారు. రేవంత్ రెడ్డి.. ఇదేనా మీ ఇందిరమ్మ రాజ్యం. ఇదేనా మీ ప్రజాపాలన? ముమ్మాటికి మీది ప్రజా కంటక పాలన. రైతు కంటక పాలన' అని సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ట్వీట్ చేశారు. 'అనారోగ్యంతో ఉన్న అన్నదాతలకు బేడీలు వేసిన రాక్షస ప్రభుత్వం. రేవంత్ రెడ్డీ, నిన్ను 'మా తెలంగాణ తల్లి' క్షమించదు గాక క్షమించదు. ఇక మీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డయి. లగచెర్ల కేసులో మీరు జైలుకు పంపిన మా గిరిజన రైతు హీర్యా నాయక్ కు నిన్న రాత్రి గుండెపోటు వస్తే.. గాంధీ ఆస్పత్రికి మానవత్వం లేకుండా బేడీలు గొలుసులు వేసి మరీ తరలించిండ్రు మీ పోలీసులు. లోపల మరి కొంతమంది ఆరోగ్యం క్షీణించినా పట్టించుకోవడం లేదు మీ అధికారులు. మీరు ఆ రైతుల మీద కక్ష కట్టి నెల రోజుల నుండి బెయిల్ రాకుండా చేస్తున్న కుట్రలన్నీ త్వరలోనే బయటపెడ్తాం. మీది ప్రజా పాలన కాదు, ముమ్మాటికీ ప్రతీకార పాలనే' అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు.

### సీఎం రేవంత్ ఆగ్రహం.. విచారణకు ఆదేశాలు

లగచర్లకు చెందిన రైతు హీర్యానాయక్ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చికిత్స కోసం రైతుకు బేడీలు వేసి సంగారెడ్డి ఆసుపత్రికి పోలీసులు తీసుకెళ్లడంపై సీరియస్ అయ్యారు. ఘటనపై అధికారులతో ఆరా తీసిన సీఎం. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని రేవంత్ హెచ్చరించారు.

# కేసీఆర్ నాయకత్వంలోనే బయ్యారం ఉద్యమం

**హైదరాబాద్** : బయ్యారం ఉక్కు-తెలంగాణ హక్కు అంటూ తెలంగాణ ఉద్యమ సమయం నుంచి కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తున్నాం ఎమ్మెల్సీ కవిత అన్నారు. 2013లోనే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు కేసీఆర్ లేఖ రాశారని గుర్తుచేశారు. బయ్యారంలో లక్షా 41 వేలకు పైగా ఎకరాల్లో 300 మిలియన్ టన్నులకుపైగా ఐరన్ ఓర్ నిల్వలు ఉన్నాయని చెనప్పారు. అక్కడ ఉక్కు పరిశ్రమ వస్తే స్థానికంగా ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు పెరుగుతాయి అన్నది కేసీఆర్ ఆలోచన అని తెలిపారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో ఉందని, కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా చట్టాన్ని మాత్రం అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు.

కేంద్రంలో పదేండ్లకు పైగా అధికారంలో ఉన్న బీజేపీ హామీని అమలు చేయడం లేదన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారని వెల్లడించారు. ఐరన్ ఓర్ నాణ్యత నేపథ్యంలో ఉక్కు పరిశ్రమ సాధ్యం కాదని బీజేపీ ప్రభుత్వం సాకు చూపిస్తున్నదని విమర్శించారు. ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు సాధ్యం కావడానికి అవసరమైన మరో 100 మిలియన్ టన్నుల ఐరన్ ఓర్‌ను ఛత్తీస్‌గఢ్ నుంచి తీసుకువచ్చేందుకు కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వంతో కేసీఆర్ మాట్లాడారని చెప్పారు. బీజేపీకి తెలంగాణ పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి, ప్రేమ ఉన్నా తక్షణమే బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కాదని పార్లమెంటు సాక్షిగా తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడం బాధాకరమన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్కరు కూడా స్పందించకపోవడం శోచనీయమని విమర్శించారు. ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గతంలో ఎంపీగా ఉన్న సమయంలో ఉక్కు పరిశ్రమ కోసం డిమాండ్ చేశారని, ఇప్పుడు మాత్రం మాట్లాడటం లేదని చెప్పారు. బీజేపీ ప్రభుత్వంపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయించాలన్నారు.

# బ్రేకులు ఫెయిల్ అయి విద్యార్థుల ఆటోకు ప్రమాదం..

**- వాహనదారులు స్పందించడంతో తప్పిన ప్రమాదం**

**షాద్ నగర్** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బైపాస్ రోడ్డులో ఓ ప్రైవేట్ స్కూల్ నుండి విద్యార్థులను తీసుకెళ్తున్న ఆటో బ్రేకులు ఫెయిల్ అయి, రోడ్డు కిందకు వెళ్లి రెండు స్తంభాల మధ్య ఇరుక్కుంది. పిల్లలు పెద్దగా అరవడంతో గమనించి వాహనంలో ఇరుక్కుపోయిన విద్యార్థులను వాహనదారులు రక్షించారు. ప్రమాదంలో విద్యార్థులు ఎవరికి ఏమి కాకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరిపీల్చుకున్నారు.

# తాండూరు గిరిజన గురుకులం ముందు బీఆర్ఎస్ ధర్నా

**వికారాబాద్** మాజీ మంత్రులు శ్రీ సబిత ఇంద్రా రెడ్డి, సత్యవతి రాథోడ్ ను వికారాబాద్ పోలీసులు అడ్డుకున్నారు. బుధవారం నాడు తాండూర్ లో గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ బారిన పడ్డ విద్యార్థులను పరామర్శించేందుకు వెళుతున్న సందర్భంగా వారిని పోలీసులు అడ్డుకున్నారు.

మరోవైపు తాండురు గిరిజన సంక్షేమ హాస్టల్ తాండూర్ గేటు ముందు బిఆర్ఎస్ నాయకులు ధర్నాకు దిగారు. విద్యార్థులను ఆస్పత్రికి తరలించాలని డిమాండ్ చేసారు. హాస్టల్ విద్యార్థులను పరామర్శించడానికి వస్తున్న బిఆర్ఎస్ నేతలు సత్యవతి రాథోడ్, సవిత ఇంద్రారెడ్డి అరెస్టులు ఖండించారు.

# సీసీ రోడ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ

**హైదరాబాద్** వేంకటేశ్వర నగర్ లోని జరుగుతున్న సీసీ రోడ్ పనులను నాయకులతో కలిసి కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పనులను 14 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ పనులు బి అర్ ఎస్ ప్రభుత్వంలో పనులు మంజూరు అయ్యాయి అని తెలిపారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి, ఏ ఈ కౌశిక్, బి అర్ ఎస్ నాయకులు యాదగిరి, గౌతమ్,శంకర్ మహిళ నాయకులు లక్ష్మి,లలిత,అర్చన మరియు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# ఏసీబీ కస్టడికి నిఖేష్ కుమార్

**హైదరాబాద్** చంచల్ గూడ జైల్లో రిమాండ్ లో ఇరిగేషన్ ఏఈ నిఖేష్ కుమార్ ను ఏసీబీ అధికాఅరులు గురువారం కు కస్టడీ కి తీసుకున్నారు. అయనను ఆదాయానికి మించిన ఆస్థుల కేసులో ఏసిబి అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు అయనను గురువారం చనీచల్ గూడా జైలు నుంచి కస్టడీకి తీసుకున్నారు. నిఖేస్ కుమార్ 500కోట్లకు పైగా అక్రమ ఆస్థులు కూడబెట్టాడని ఆరోపణలు వచ్చాయి. బీనామి ఆస్థులపై ఏసీబీ దర్యాప్తు చేయనుంది.

# ఛతీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

**- 12మంది మావోయిస్టులు మృతి**

ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు

. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం ఉదయం 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు.?

# ప్రకటనలు కాదు కావల్సింది.. పథకాలు

**- ఎక్స్‌వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ ఎద్దేవా**

హైదరాబాద్, డిసెంబర్ 12 (ఆర్ఎన్ఎ): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలతో కాలం గడుపుతుందని, కావల్సింది ప్రకటనలు కాదని పథకాలని అవి గుర్తుపెట్టుకుంటే మంచిదని మాజీ మంత్రి కేటీఆర్ ఎక్స్‌వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. కోతలు, కూతలు కాదు చేతలు కావాలంటూ చురకలంటించారు. అధికారంలోకి వస్తే ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు అని ఊదరగొటారన్నారు.

కానీ ఏడాదిగా ప్రకటనలతోనే కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు. అర్హుల కోసం, అమలు కోసం మంత్రివర్గ ఉపసంఘం అని సభలు, సమావేశాలు పెట్టారని, ఏడాదిగా రైతుబంధు మీద కొండను తవ్వి ఎలుకను పట్టలేదు.. మంత్రివర్గ ఉప సంఘం నివేదిక ఊసేలేదు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోసం అబద్ధాలు చెప్పారని, అధికారం దక్కిన తర్వాత పథకాల ఎగవేతకు కుంటిసాకులు వెతుకుతున్నారని విమర్శించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఆత్మవిశ్వాసంతో మీసం మెలేసిన రైతన్నలను.. ఏడాది కాంగ్రెస్ పాలనలోనే అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. ఇప్పటికైనా కల్లు తెరవాలని సూచించారు. వర్షం కురుస్తుందో లేదో, సాగునీరు, కరెంట్, పెట్టిన పెట్టుబడికి తగిన దిగుబడి వస్తుందో.. లేదో? అని తెలియకున్నా భూమిని నమ్మి సేద్యం చేసి ప్రపంచానికి బువ్వను అందించే రైతన్నలకు భరోసా ఇవ్వాలన్నారు. అమ్మల విషయంలో, అన్నదాతల విషయంలో వివక్ష చూపొద్దన్నారు. పథకాల అమలు ఎగవేతకు కారణాలు వెతకొద్దన్నారు.

# ఓటర్లను ఆకర్షించేందుకు ఆప్‌ఆద్మీపార్టీ హామీల వర్షం

న్యూఢిల్లీ,డిసెంబర్ 12 (ఆర్ఎన్ఎ): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడు పెంచింది. ఓటర్లను ఆకట్టుకునేందుకు అనేక హామీలు ప్రకటిస్తోంది. ఇప్పటికే ఆటో డ్రైవర్లకు ఐదు కీలక హామీలు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మహిళలకు ఆమ్ ఆద్మీ పార్టీ గుడ్ న్యూస్ చెప్పింది. వచ్చే ఎన్నికల్లో ఆప్‌ను గెలిపిస్తే 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకూ నెలకు రూ.2,100 అందజేస్తామని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు.

గురువారం సీఎం అతిశీతో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేజ్రీవాల్ మాట్లాడుతూ.. 'ప్రతి మహిళకు రూ.1,000 ఇస్తామని గతంలో హామీ ఇచ్చాము. అయితే, కొంతమంది మహిళలు నా వద్దకు వచ్చి ద్రవ్యోల్బణం కారణంగా రూ.1,000 సరిపోవడం లేదని చెప్పారు. అందుకే వారి అభ్యర్థన మేరకు 18 ఏళ్లు పైబడిన మహిళలందరికీ నెలకు రూ.2,100 ఇస్తాం' అని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలోకే ఈ మొత్తాన్ని జమ చేయనున్నట్లు వెల్లడించారు.

## కొత్త మారిటైమ్ పాలసీ

# తీసుకువచ్చిన ఏపీ ప్రభుత్వం

**- 2024-29 ఏపీ మారిటైమ్ పాలసీ విడుదల**

**- మారిటైమ్ పాలసీ అమలుకు నోడల్ ఏజన్సీగా మారిటైమ్ బోర్డు**

**- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**అమరావతి** ఏపీ మారిటైమ్ పాలసీ 2024 - 29ని కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో పోర్టు ఆధారిత అభివృద్ధి, పారిశ్రామిక ప్రాజెక్టులు, షిప్ బిల్డింగ్ క్లస్టర్లు, లాజిస్టిక్స్, ఇతర మారిటైమ్ సేవలు అందించేలా నూతన పాలసీని రూపొందించారు. ఏపీ మారిటైమ్ విజన్ను ఆవిష్కరించటంతో పాటు భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేలా కొత్త విధానాన్ని ప్రభుత్వం రూపొందించింది. సుదీర్ఘమైన తీర ప్రాంతం, పోర్టులు, ఇతర ప్రాజెక్టుల అభివృద్ధికి వినియోగించేలా విధాన రూపకల్పన చేసింది. 2030 నాటికి భారత మారిటైమ్ గేట్ వేగా ఏపీని మార్చేందుకు వీలుగా కార్యాచరణ చేపట్టింది. కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యాలను పెంపొందించేలా మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్ణయించింది. ప్రపంచంలోని 20 భారీ పోర్టుల్లో ఒకటి ఏపీలో ఉండే విధంగా సామర్థ్యం పెంపు లక్ష్యంగా ఈ పాలసీ రూపొందించింది. 2047 నాటికి దేశంలోని పోర్టుల్లో నిర్వహిస్తున్న మొత్తం కార్గోలో 20 శాతం ఏపీలోనే నిర్వహించేలా కార్యాచరణ చేపట్టింది. అలానే పోర్టుకు సంబంధిత వ్యవహారాల్లో 5 వేల మంది నిపుణులను 2028 నాటికల్లా తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మారిటైమ్ పాలసీ అమలుకు ఏపీ మారిటైమ్ బోర్డును నోడల్ ఏజన్సీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## డ్వాక్రా మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలి

**అమరావతి** పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధిపై రెండవ రోజు కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడారు. రాష్ట్రంలో వివిధ సామాజిక ఫించన్లు అర్హులకు అందేలా, అనర్హులను తొలగించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఇందుకు సాంకేతిక, హైబ్రిడ్ విధానాలను వినియోగించి ఫిజికల్ వెరిఫికేషన్తో అనర్హులను తొలగించాలి. ముఖ్యంగా వికలాంగులకు జారీ చేసే సదరం సర్టిఫికెట్ల జారీలో అక్రమాలను పూర్తిగా నివారించాలని అన్నారు. సర్టిఫికెట్లు జారీ చేసే డాక్టర్లు మెడికల్ బోర్డు మార్గదర్శకాలు సక్రమంగా పాటిస్తున్నారా లేదా పరిశీలించాలి. ఎక్కడైనా సదరం సర్టిఫికెట్ల జారీలో మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే సంబంధిత డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఓ వరం. ఉపాధి నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుని పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పించాలి. 100 రోజుల పనులు పూర్తి చేస్తే మెటీరియల్ కాంపోనెంట్ కింద నిధులు వస్తాయి. వాటితో వేగవంతంగా పనులు పూర్తి చేయొచ్చు. 15వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామ పంచాయతీలకు ఇప్పటికే రూ.2 వేల కోట్లు విడుదల చేశాం. మరో రూ.1100 కోట్లు త్వరలో విడుదల కానున్నాయి. రాష్ట్రంలో సుమారు 80వేల కి.మీ లు గ్రామీణ రహదార్లు ఉన్నాయి. మేజర్ పంచాయితీ రోడ్లు అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకోవాలి. గ్రామాల్లో అంతర్గత రహదారులు అభివృద్ధి సంతృప్తికరంగా ఉందని సియం సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు, తాగునీరు, మరుగుదొడ్లు, ఇంటింటా చెత్త సేకరణ వంటి కనీస సౌకర్యాలు కల్పించడం పంచాయితీల బాధ్యతని అన్నారు. 15వ ఆర్థిక సంఘం, సీనరేజీ తదితర నిధులు సమీకరించి పనులు చేపట్టాలని సియం చంద్రబాబు కలెక్టర్లుకు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం జల్జీవన్ మిషన్ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. ఈ ప్రభుత్వంలో ఆ పనులన్నీ పూర్తిగా మొదలు పెట్టాం. డ్వాక్రా మహిళలను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. సుమారు 30 ఏళ్ళుగా స్వయం సహాయక సంఘాల మహిళలు కేవలం పొదుపు చేయడం, బ్యాంకు రుణాలు తీసుకోవడం, చిన్న చిన్న వ్యాపారాలు చేయడానికే పరిమితం అయ్యారు. ఇకపై ప్రతీ డ్వాక్వా మహిళను ఒక ఔత్సాహిక పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని సియం స్పష్టం చేశారు.

## స్పీడ్ ఆఫ్ బిజినెస్‌లో ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టాలి

**- పోటీ పడుతూ పనిచేయాలి - అప్పుడే పెట్టుబడులు పెరుగుతాయి**

పెట్టుబడులు ఆకర్షించడానికి దేశంలో అన్ని రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. స్పీడ్ ఆఫ్ బిజినెస్ లో మనం ఇతర రాష్ట్రాలను వెనక్కి నెట్టి ముందుండాలి. పెద్ద పెద్ద పెట్టుబడులు, పరిశ్రమలు రాష్ట్రానికి రావాలని ప్రతిపాదనలు వస్తే వాటిని సచివాలయం స్థాయి నుంచి మేం పర్యవేక్షిస్తుంటామని మంత్రి లోకేష్ అన్నారు. గురువారం నాడు కలెక్టర్ల భేటీలో అయన మాట్లాడారు .. కానీ జిల్లాల్లో ఎంఎస్ఎంఈ రంగంలో చిన్న చిన్న పెట్టుబడులు పెట్టడానికి ఎంతో మంది ముందుకు వస్తున్న వారికి అనుమతులు ఇవ్వడంలో ఎలాంటి జాప్యం జరగరాదు. 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎంఎస్ఎంఈ రంగంలో 80 శాతం ఉద్యోగాలు కల్పించవచ్చు. జిల్లా కలెక్టర్లు తమ జిల్లాలకు వచ్చే పెట్టుబడుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా వేగంగా అనుమతులు వచ్చేలా చూడాలి. నెలలు, సంవత్సరాలు అంటూ కాలయాపన జరగకూడదు. రోజుల్లోనే పనులు జరిగిపోవాలి. మనం ఏ మాత్రం అలసత్వం ప్రదర్శించిన ఇతర రాష్ట్రాలకు పెట్టుబడులు తరలిపోతాయి. స్పీడ్ ఆఫ్ బిసినెస్ కు కలెక్టర్లు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

## తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలకూ పింఛన్లు ఇవ్వాలి

**అమరావతి :** ఏపీలో తల్లిదండ్రులు చనిపోయిన చిన్నారులకూ పింఛన్లు ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కలెక్టర్ల సదస్సులో ఈమేరకు ఆయన సూచించారు. ఇక రానున్న 3 నెలల్లో అనర్హులను గుర్తించి పింఛన్లు కట్ చేయాలని స్పష్టం చేశారు.ఆ తర్వాత కూడా అనర్హులు తేలితే కలెక్టర్లను బాధ్యులను చేస్తానని హెచ్చరించారు కాగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల మంది అనర్హులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.


# ఐదు ఇసుక లారీల పట్టివేత

**జగ్గయ్యపేట** చిలకల్లు జాతీయ రహదారిపై ఇసుక లారీలను పోలీసులు పట్టుకున్నారు. ఐదు లారీల ఇసుకను పట్టుకుని ఐదుగురు పై కేసు నమోదు చేసారు. పట్టుబడిన లారీలు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించినవి. చందర్లపాడు మండలం కాసరాబాదు గ్రామ కృష్ణానది నుండి ఓవర్ లోడుతో ఐదు ఇసుక లారీలను తెలంగాణకు తరలిస్తుండగా చిలకల్లు పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నారు

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని

# ప్రారంభించిన న్యాయమూర్తులు

**- పాల్గొన్న న్యాయమూర్తులు తౌషిద్ హుస్సేన్, మహమ్మద్ గౌస్‌లు**




**సత్తెనపల్లి :** పల్నాడు జిల్లా సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం కోర్టు ఆవరణలో న్యాయవాదులు, గుమస్తాలు, కోర్టు సిబ్బందికి ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన జూనియర్ సివిల్ న్యాయమూర్తి తౌషిద్ హుస్సేన్, రెండోవ అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి మహమ్మద్ గౌస్ లు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానమని వాటిలో కళ్లు అత్యంత ముఖ్యమైన అని చెప్పారు. మంచి దృష్టి కలిగి ఉండేందుకు వైద్యుల సలహా మేరకు ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇరువురు న్యాయమూర్తులు తమ కళ్లను పరీక్షించుకున్నారు. నరసరావుపేట మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ రామలింగారెడ్డి, సిబ్బంది శిబిరంలో పాల్గొని న్యాయవాది, న్యాయవాది గుమస్తానలు, కోర్టు సిబ్బందిని పరీక్షించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

# మేఘన్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వనపర్తి** వనపర్తి పట్టణంలో 7 వ వార్డుకు చెందిన వనం వెంకటస్వామి మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ నక్క రాములు వనపర్తి ఓఎం తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది పాల్గొన్న నాయకులు శ్రీనివాసులు గాడిదల బాలస్వామి అందరూ కలిసి మరణించిన వనం వెంకటస్వామి గారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

## రెండు రోజులపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం...



**తుగ్గలి** విద్యుత్ పనుల అభివృద్ధి మరియు మరమ్మత్తుల దృష్ట్యా రెండు రోజులపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తుగ్గలి మండల విద్యుత్ శాఖ ఏ.ఈ మహేశ్వర్ రెడ్డి తెలియజేశారు.గురువారం రోజున విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 13,14వ తేదీలలో అనగా శుక్ర మరియు శనివారాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తుగ్గలి మరియు జొన్నగిరి సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏ.ఈ మహేశ్వర్ రెడ్డి తెలియజేశారు.అదేవిధంగా ఈ రెండు రోజులు రైతులకు సంబంధించిన బోర్లకు తెల్లవారుజాము నుండే త్రి ఫేస్ విద్యుత్ సరఫరాను అందజేస్తామని ఆయన తెలియజేశారు.కావున రైతులు మరియు వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఎలక్ట్రికల్ ఏ.ఈ మహేశ్వర్ రెడ్డి తెలియజేశారు.

## కష్టం తెలిసిన దళిత బిడ్డనే గెలిపించుకుంటాం

కరీంనగర్,అదిలాబాద్, నిజామాబాద్,మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డి.ఎస్.పి మదనం గంగాధర్ నే గెలిపించుకొని తీరుతామని మాదిగ మాదిగ ఉపకులాల ఐక్యవేదిక సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో స్పష్టం చేసింది. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు చింతల రాజలింగం, ఇటుక రాజు మాదిగ, జన్ను కనకరాజు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారి సంపూర్ణ మద్దతును డి.ఎస్.పి మదనం గంగాధర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుండి పేదరికంలో మగ్గి తన కష్టంతో 22 సంవత్సరాలకే పోలీస్ శాఖలో ఎస్సై స్థాయి నుండి అంచలంచలుగా ఎదిగి ప్రస్తుతం డి.ఎస్.పి స్థాయిలో ఉన్న మదనం గంగాధర్ ఎంతో ఉన్నత స్థాయిని అనుభవిస్తూ అలాంటి జీవితాన్ని సైతం ప్రజాసేవకై త్యాగం చేసి బయటికి వస్తున్నారని అన్నారు. అత్యున్నత జీవితాన్ని, తన డి.ఎస్.పి ఉద్యోగాన్ని వదిలి ప్రజాసేవకై కరీంనగర్,అదిలాబాద్, నిజామాబాద్,మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేయబోతున్న దళిత బిడ్డను గుర్తించి కాంగ్రెస్ పార్టీ తనకు అవకాశం కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కష్టం తెలిసిన బిడ్డలకే అవకాశం ఇస్తే ప్రజాసేవలో వారు తమదైన ప్రతిభ కనబరుస్తారని అందుకే మాదిగ,మాదిగ ఉపకులాల ఐక్యవేదిక వారికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం



**మెట్ పల్లి :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని మెట్ పల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు చొరవతో కోరుట్ల నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు.

మెట్ పల్లి పట్టణంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, కోర్టు సమీపంలోని మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, రెండు కబ్రాస్తాన్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 4 లక్షలు చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. శాంతినగర్ లోని బుడిగజంగం కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 2 లక్షలు, ఆర్డీవో కార్యాలయం సమీపంలో టీచర్స్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, పట్టణంలోని ఏడో వార్డు పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, మోచి సంఘం, సిక్కుల కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు రూ. 2 లక్షలు చొప్పున, మాల సంఘం, మాదిగ సంఘం కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు రూ. 3 లక్షల చొప్పున, రేగుంట కెనాల్ వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనులకు రూ. 2 లక్షలు, పట్టణంలోని దుబ్బవాడలో రెండు డ్రైనేజీ నిర్మాణ అభివృద్ధి పనులకు రూ. 3 లక్షల చొప్పున, ఆరపేటలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 3 లక్షలు, ఆరపేటలోని శివాలయం వద్ద కల్వర్టు, డ్రైనేజీ నిర్మాణ పనులకు రూ. 3 లక్షలు, జిల్లా పరిషత్ హై స్కూల్లో బాత్రూం నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు, టీపీసీసీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని, సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. మరింత అభివృద్ధికి ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ యామ రాజయ్య, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మార్గం గంగాధర్, పన్నాల మాధవరెడ్డి, ఎర్రోళ్ల హన్మాండ్లు, ముఖీం తదితరులు పాల్గొన్నారు.

# ఏయూలో

# ఆర్గానిక్ మేళ ప్రారంభం

**విశాఖపట్నం** విశాఖ ఆంధ్ర యూనివ ర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఐద వ ఆర్గానిక్ మేళా ను విశాఖ జీవీ ఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ తో పాటుగా విశాఖ తూర్పు నియో జకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ఆర్గానిక్ మేళాను ప్రారంభించారు.ఈ మేళను గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదా రుల సంఘం ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ ఆర్గానిక్ మేళాలో 50 మంది రైతులు గిరిజనులు సుమా రుగా 200 స్టాల్స్ పైగా ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రకృతి ఆధారితమైన ఆర్గానిక్ ఈ యొక్క మేళాను ప్రతి ఒక్కరు సద్వినియో గం చేసుకోవాలని పిలుపునిచ్చా రు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, గోదారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దాట్ల సుబ్రమణ్య వర్మ, గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపక కార్యదర్శి జే వి రత్నం అధిక సంఖ్యలో రైతు లు వినియోగదారులు పాల్గొన్నారు

## పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుంది



**జగిత్యాల :** పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొంతుందని జగిత్యాల డిఎస్పీ రఘుచంధర్ అన్నాను. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషన్ వద్ద నవచేతన విజ్ఞాన సమితి ప్రజాపక్షం దినపత్రిక వారి సంచార పుస్తకాలయం ప్రదర్శనను నవ చైతన్య విజ్ఞాన సమితి సంస్థ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ప్రజపక్షం ప్రతినిధి, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ సీఐ ఎస్.వేణుగోపాల్ తో కలసి జగిత్యాల డిఎస్పీ గురువారం ప్రారంభోత్సవ0 చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ రఘుంచందర్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల కొత్త విషయాలు తెలుసుకోవచ్చని చెభుతూ ప్రతి ఒక్కరు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. ప్రపంచంలో జరుగుతున్నా, జరిగిన విషయాలు, వ్యక్తిత్వ వికాసం, చైతన్యానికి సంబందించిన అన్నిటికి మూలాధారం పుస్తకమేనని పేర్కొన్నారు. పుస్తకాలు చదవడం ద్వారా ప్రపంచ విజ్ఞానం తెలుసుకోవచ్చని, పుస్తకాలు ప్రతి మనిషిని ఉత్తమంగా తీర్చిదిద్దుతాయని, ప్రపంచ విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని, మంచి నడవడికని నేర్పుతాయన్నారు.ఈ మధ్యకాలంలో ప్రజలు సెల్ పోన్ మోజులో పడి పుస్తకాలు చదవడంలో చాలా వెనుకబడి పోతున్నారని, వాస్తవంగా ఒక సెల్ ఫోన్ లో 30 శాతం సమాచారం మాత్రమే ఉంటుందని, పుస్తకాల ద్వార వంద శాతం సమాచారం తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు. ప్రజలకు, పాఠకులకు వినోదానికి, విజ్ఞానానికి ఎంతగానో ఉపయోగపడే పుస్తకాలు ఎక్కడికో దూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకునే ఇబ్బంది కలగకుండా జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసి మనకు కావాల్సిన పుస్తకాలను పాఠకులకు అందిస్తున్నందుకు నవచేతన విజ్ఞాన సమితి వారిని అభినందిస్తున్నామనీ డిఎస్పీ చెప్పారు.ఈ సందర్భంగా నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయంలో విజ్ఞానం, వినోదం, సైన్స్, సాహిత్యం, బాలల కథలు, నవలలు, గణితం, ఆధ్యాత్మికం, పర్సనాలిటీ, సాంకేతికత, సామాజిక అంశాలకు చెందిన పుస్తకాలు పిల్లలకు, పెద్దలకు ప్రతీ ఒక్కరికీ ఎంతగానో విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు ఇందులో లభిస్తాయనీ రఘుచ0ధర్ వివరించారు. జగిత్యాల ప్రజలు, యువకులు, ఉద్యోగులు, సాహితీవేత్తలు, మేధావులు పుస్తాకలయానికి వెళ్లేందుకు డిసెంబర్ 15 వరకు పట్టణంలో ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని డీఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ ప్రజాపక్షం విలేకరి సంపత్ కుమార్, పాత్రికేయులు సిరిసిల్ల వేణుగోపాల్, పులి నర్సయ్య,బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు వంశి, నవచేతేన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయ ఇంచార్జి సి.హెచ్. గోపాలకృష్ణ, అసిస్టెంట్ జి.ప్రభాకర్, డ్రైవర్ యాదయ్య , పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు

# న్యాయవాది రమేష్ ఆర్థిక సాయం

**- ఔదార్యం చాటుకుంటున్నన్యాయవాది రమేష్ కు పలువురు అభినందనలు**




**కోరుట్ల :** పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది తోకల రమేష్ ఆర్థిక సాయం అందిస్తూ ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. కోరుట్ల పట్టణానికి చెందిన పందిరి కృష్ణ కుమార్తె మేఘన వివాహానికి గురువారం ఆర్థిక సాయం అందించారు. వివాహ ఏర్పాట్లలో ఏమాత్రం లోటు లేకుండా ఘనంగా ఆడపడుచు పెళ్లి జరిపించేందుకు తన వంతు సాయాన్ని అందించారు. 2022లో కూడా పందిరి కృష్ణ ప్రథమ కుమార్తె భవాని వివాహానికి కూడా నూతన వస్త్రాలు, మంగళ సూత్రం, మట్టెలు, వంట సామాగ్రి అందించారు. కోరుట్ల మండలం అయిలాపూర్, చిన్నమెట్ పల్లి గ్రామాలకు చెందిన వివాహాలకు ఆర్థిక సాయం అందించారు. ఇలాగే మెట్ పల్లి అరెపేట్ గ్రామానికి చెందిన అనాథ అమ్మాయి, అబ్బాయి వివాహానికి మంగళ సూత్రాలు, మట్టెలు, నూతన వస్త్రాలు, పేదింటి ఆడపడుచు పెళ్లి అంగరంగ వైభవంగా జరిపించేందుకు ప్రముఖ న్యాయవాది తోకల రమేష్ తమకు తోచినంత సాయం చేసి పెళ్లి సామాగ్రితోపాటు పుస్తె, మట్టెలు, నూతన వస్త్రాలు అందించారు. పేదింటి అమ్మాయి పెళ్లికి అండగా నిలిచి గురువారం పుస్తే, మట్టెలు, నూతన వస్త్రాలు, దాదాపుగా 25వేల విలువైన సామాగ్రి పందిరి మేఘన తండ్రి కృష్ణకు అందించారు. పేదింటి యువతుల పెళ్ళిళ్ళ కోసం ఆర్థికంగా అండగా నిలుస్తున్న ప్రముఖ న్యాయవాది తోకల రమేష్ ను పలువురు ప్రముఖులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రాంగోపాల్, ప్రముఖ వ్యాపారవేత్తలు పోతని ఆదిమల్లయ్య, సిరిపురం గణేష్, కుంట తిరుమల్, కల్లూర్, ఝాన్సీ రోడ్ గంగపుత్ర సంఘాల అధ్యక్షులు పెద్దబోయిని పండరి, దేశవేణి మోహన్, పల్లికొండ అంజయ్య, పల్లికొండ రవి, పందిరి శేఖర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**- ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**కోరుట్ల :** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను గురువారం రోజున నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో, ఎర్దడి గ్రామం తోపాటు మెట్ పెల్లి మండల వెంపేట్, గ్రామంలో పలు వార్డు లో ఇళ్లులేని నిరుపేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచిం చారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుం బాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు. జిల్లాలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజ పాలన దరఖాస్తు ఆధారంగా నిరుపేదను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తావని తెలిపారు. ఎర్దాడి గ్రామంలో సర్వే చేసిన సరళిని పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ల్యాండ్ డాక్యుమెండను ప్లాటును స్వయంగా పరిశీలించి.కలెక్టరు దగ్గర ఉండి వివరాలను నమోదు చేయించారు. కలెక్టర్ వెంట, హౌసింగ్ ఈఈ, రాజేశ్వర్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జనవరి నుంచి అందుబాటులోకి
# రెండు పథకాలు

**విశాఖపట్టణం :** కొత్త ఏడాది వస్తోంది. వరుస పథకాలు తెస్తోంది. ఇదే పాట పాడుతున్నారు ఏపీ మహిళా లోకం. అంతేకాదు ప్రభుత్వం కూడా ఆ మేరకు ముందడుగు వేస్తోంది. ఇప్పటికే 6 నెలల పాలన పూర్తి చేసుకున్న ఏపీ ప్రభుత్వం, మహిళా లోకానికి వరాలు కురిపించేందుకు సిద్దమైంది. ఇంతకు ఆ వరాలు ఏమిటో తెలుసుకుందాం.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించింది. అయితే వరదలు పోటెత్తడంతో కొంత వరదసాయం అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇప్పటికే ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చే పథకాన్ని ప్రారంభించగా, ప్రతి రైతుకు ఏటా రూ. 20 వేల సాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధం కానుంది.అయితే ఫ్రీ బస్సు అమలు, ప్రతి మహిళకు నెలకు రూ. 1500 పథకాలు అమలుపై ప్రభుత్వం నుండి ఎటువంటి నిర్ణయం రాకపోవడంతో, కొంత ప్రజల్లో ఈ పథకాలపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. వైసీపీ సైతం ఈ పథకాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు విమర్శలు చేస్తోంది.కాగా నిరుద్యోగులకు డీఎస్సీ నోటిఫికేషన్ అతి త్వరలో విడుదల కానుంది. దీనికి సంబంధించి ఇప్పటికే ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్ లో సిలబస్ ను కూడా విడుదల చేసింది. ఇది ఇలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అధ్వాన్నంగా ఉన్న రహదారుల అభివృద్ధిపై కూడా ప్రభుత్వం దృష్టి సారించడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మహిళల ఫ్రీ బస్సు స్కీమ్ పై ప్రభుత్వం తర్జనభర్జనలు చేసి, సంబంధిత అధికారులతో సమావేశాలు కూడా నిర్వహించింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వరదలు రాగా, కొంత ఈ పథకాలకు అడ్డు పడిందని చెప్పవచ్చు. అందుకే కాబోలు కొత్త ఏడాదిలో మహిళలకు గుడ్ న్యూస్ చెప్పనుందట.ఫ్రీ బస్సు పథకంతో పాటు, ప్రతి మహిళకు నెలకు రూ. 1500 అందించేందుకు ప్రభుత్వం తగిన కార్యాచరణ సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే ఈ పథకాలకు అర్హతలకు సంబంధించి కొంత క్లారిటీ వచ్చిన వెంటనే కొత్త సంవత్సరం మహిళలకు కానుకగా ప్రకటించే అవకాశం ఉంది. దీన్ని బట్టి కొత్త ఏడాది మహిళలకు వరాలు కురిపిస్తుందని చెప్పవచ్చు. మరి లబ్ది పొందేందుకు మీరు సిద్దంగా ఉండండి సుమా.. ఏ క్షణంలోనైనా ప్రభుత్వం నుండి ప్రకటన వచ్చే వీలుంది.

## సౌందర్య బంగ్లా చుట్టూనే మంచు వారి లొల్లి

**హైదరాబాద్ :** మంచు మనోజు కుటుంబలో ఆస్తుల చిచ్చి రచ్చకెక్కింది. గతంలో ఇంట్లోనే ఉన్న ఈ వివాదాలు ఇప్పుడు వీధికెక్కాయి. ముఖ్యంగా మంచు మనోజ్, మోహన్ బాబు లమధ్య ఈ వివాదం తారాస్థాయికి చేరుకుంది.టాలీవుడ్ ఇండస్ట్రీలో మోహన్ బాబకు ప్రత్యేక గుర్తింపు ఉంది. నటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో సినిమాల్లో నటించిన ఆయన రియల్ లైఫ్ లోనూ రాజకీయాల్లో ప్రవేశించారు. పలు సందర్భాల్లో మోహన్ బాబు తన ఫ్యామిలీ గురించి గొప్పగా చెప్పుకునేవారు. తమ కుటుంబం క్రమశిక్షణకు మారుపేరు అనుకునేవారు. కానీ ఇప్పుడు ఆయన కుమారుడు మంచు మనోజ్ తో గొడవలు రావడంతో ఆయన దీనిని తీవ్ర అవమానంగా ఫీలవుతున్నారు. తాజాగా మోహన్ బాబు నివాసం ఉంటున్న వద్దకు మంచు మనోజ్ బౌన్సర్లతో కలిసి వెళ్లారు. ఈ క్రమంలో మోహన్ బాబు నియంత్రణ కోల్పోయి మీడియాపై దాడి చేయడం కలకలం రేపింది. ఈ నేపథ్యంలో అసలు గొడవ ఎందుకు జరుగుతోంది? దేని కోసం మోహన్ బాబు, మంచు మనోజ్ మధ్య వాగ్వాదం ఏర్పడుతుంది? అనే వివరాల్లోకి వెళితే..మంచు మనోజు కుటుంబలో ఆస్తుల చిచ్చి రచ్చకెక్కింది. గతంలో ఇంట్లోనే ఉన్న ఈ వివాదాలు ఇప్పుడు వీధికెక్కాయి. ముఖ్యంగా మంచు మనోజ్, మోహన్ బాబు లమధ్య ఈ వివాదం తారాస్థాయికి చేరుకుంది. ప్రస్తుతం మోహన్ బాబు శంషాబాద్ శివారులోని జల్ పల్లిలోని ఓ లగ్జరీ ఫాంహౌజ్ లో ఉంటున్నారు. అయితే ఈ వివాదం అంతా ఈ బంగ్లా చుట్టేనని అర్థమవుతోంది. మోహన్ బాబుకు చెందిన ఇది తనకే కావాలని మంచు మనోజ్ పట్టుబడుదుతున్నాడు. కానీ అలా కుదరదని మోహన్ బాబు అంటున్నాడు.అయితే ఈ బంగ్లా గురించి తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఎందుకంటే ఇది దివంగత నటి సౌందర్యకు చెందినది. ఆమెకు చెందిన దీనిని మోహన్ బాబు సొంతం చేసుకున్నారు. సౌందర్య చనిపోయిన తరువాత ఆమె కుటుంబ సభ్యులు దీనిని మోహన్ బాబుకు విక్రయించారని కొందరు చెబుతున్నారు. కానీ అక్రమంగా తీసుకున్నారని మరికొందరు వాదిస్తున్నారు. కానీ నిజమేంటో తెలియాల్సి ఉంది. అయితే ఈ ఫాం హస్ విలువ రూ.100 కోట్లు ఉంటుందని సమాచారం. అంతేకాకుండా ఇది లగ్జరీ లెవల్లో ఉండడంతో దీనిని సొంతం చేసుకోవాలని మంచ మనోజ్ పట్టుబడుతున్నాడు.కానీ మోహన్ బాబు మాత్రం తనకున్న ముగ్గరి సంతానానికి సమానంగా ఆస్తులు ప్రకటిస్తానని చెప్పారు. మోహన్ బాబుకు విష్ణుతో పాటు మనోజ్ కుమారులు ఉండుగా కూతురు లక్ష్మీ ఉన్నారు. అయితే ఈ గొడవ ఎక్కువగా మంచు మనోజ్, మోహన్ బాబు మధ్యే ఎక్కువగా సాగుతోంది. ఈ విషయంలో ఎవరికి వారే తమదే న్యాయం అని అంటున్నారు. అయితే తాజాగా జరిగిన గొడవలో మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడి చేయడం కలకలం రేపుతోంది. విషయంలో మంచు ఫ్యామిలీ మొత్తానికి నోటీసులు అందినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా మోహన్ బాబు తాజాగా మనోజ్ ను ఉద్దేశించి ఓ ఆడియోను రిలీజ్ చేశారు. కేవలం ఆస్తి కోసం తన పరువు తీస్తున్నావని మనోజ్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వల్ల తల్లి ఆసుప్రతి పాలైందని, ఎవరో చెప్పిన మాటలు విని తండ్రిపై దాడి చేయడం తగదని అన్నారు. ఇక మీడియా ప్రతినిధులపై దాడి చేయడంతో ఆయనపై చర్యలు తీసుకోవాలని కొందరు ఆందోళన చేస్తున్నారు

### సూరత్‌లో వస్త్ర పరిశ్రమపై
## బంగ్లా అల్లర్ల ప్రభావం

**గాంధీనగర్ :** కరోనా లాక్‌డౌన్‌తో వస్త్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోయింది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది వస్త్ర పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రతిరోజు కోట్లాది రూపాయల వ్యాపారం జరిగే వస్త్ర పరిశ్రమ కరోనా లాక్‌డౌన్ కారణంగా మూతపడింది. చిన్న దుకాణాల నుంచి పెద్ద షోరూమ్‌ల వరకు ఎక్కడా వస్త్ర వ్యాపారం కొనసాగించకపోవడంతో అక్కడి వ్యాపారులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు. అంతే కాదు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఏటా 200 కంటైనర్లలో పత్తి నూలు చైనాకు ఎగుమతి అయ్యేది. కరోనా కారణంగా పత్తి నూలు ఎగుమతులు నిలిచిపోయాయి. వస్త్ర పరిశ్రమ కూడా పూర్తిగా ఇబ్బందుల్లో పడింది. కరోనా లాక్‌డౌన్‌తో వస్త్ర పరిశ్రమలో ఉత్పత్తి కూడా నిలిచిపోయింది. అప్పటి నుంచి వస్త్ర వ్యాపారం పుంజుకునే అవకాశం లేదని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడ్డాయి. కానీ ఇప్పడిప్పుడే కరోనా నుంచి కోలుకుని వస్త్ర పరిశ్రమ గాడిలో పడుతుంది అనుకునే లోపే మళ్లీ దానికి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది.బంగ్లాదేశ్‌లో ఇటీవలి అధికార మార్పు ప్రభావం భారతదేశంలోని గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ నగరంలోని వస్త్ర పరిశ్రమపై తీవ్రంగా పడింది. షేక్ హసీనా అధికారం నుండి వైదొలిగి, మహ్మద్ యూనస్ నాయకత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత, బంగ్లాదేశ్ రాజకీయ, ఆర్థిక పరిస్థితి అస్థిరంగా మారింది. సూరత్‌కు చెందిన 250 మందికి పైగా వ్యాపారవేత్తలను ఇది నేరుగా ప్రభావితం చేసింది. వీరికి రావాల్సిన రూ.550 కోట్లు నిలిచిపోయాయి.సూరత్ వస్త్ర పరిశ్రమ బంగ్లాదేశ్ మార్కెట్‌లకు చీరలు, డ్రెస్ మెటీరియల్స్, సాదా దుస్తులకు ప్రధాన సరఫరాదారు. ఢాకా, చిట్టగాంగ్, మిర్పూర్, కొమిల్లా వంటి నగరాల్లో ఈ ఉత్పత్తులకు విపరీతమైన డిమాండ్ ఉంది. సూరత్ ఆర్థిక వ్యవస్థకు వస్త్ర పరిశ్రమ ప్రధాన ఆధారం, వేలాది మంది ప్రజల జీవనోపాధి దీనిపై ఆధారపడి ఉంది.బంగ్లాదేశ్‌లో అధికార మార్పిడి తర్వాత వ్యాపార వాతావరణం అనిశ్చితంగా మారింది. బంగ్లాదేశ్‌లో గత ఏడాది కాలంగా పరిస్థితి దారుణంగా ఉందని, అయితే కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితి మరింత దిగజారిందని వ్యాపారులు అంటున్నారు. వస్తువుల ఎగుమతి కొనసాగుతోంది, కానీ చెల్లింపు సకాలంలో అందడం లేదు. 550 కోట్ల మేర నిలిచిపోవడం వ్యాపారుల ఆర్థిక పరిస్థితిని కుదిపేసింది.సూరత్ నుండి బంగ్లాదేశ్‌కు నేరుగా లేదా కోల్‌కతా ద్వారా సరుకులు పంపబడతాయి. ప్రస్తుత సంక్షోభంలో వ్యాపారులు ఆర్థికంగానే కాకుండా మానసిక ఒత్తిడిని కూడా ఎదుర్కొంటున్నారు. అదే సమయంలో, బంగ్లాదేశ్‌లోని హిందూ సమాజంలో భయం, పెరుగుతున్న అశాంతి వాతావరణం వ్యాపారానికి మరిన్ని అడ్డంకులను సృష్టిస్తోంది.ఈ తీవ్రమైన సమస్యపై సూరత్‌కు చెందిన అదాతియా అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రికి లేఖ రాసింది. ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం దౌత్యపరమైన చర్యలు తీసుకుంటుందని, తద్వారా తమ చిక్కుకున్న డబ్బును తిరిగి పొందవచ్చని వ్యాపారులు విశ్వసిస్తున్నారు.

## తిరుమలలో భారీ వర్షం

**తిరుమల** గురువారం ఉదయం తిరుమలలో భారీ వర్షం కురిసింది. దాంతో భక్తులు ఇబ్బందులకు గురయ్యారు. దానికి తోడు చలి తీవ్రత పెరిగింది. ఘాట్ రోడ్డులలో వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచించారు. కొండచరియలు విరిగేపడే ప్రమాదం ఉండడంతో అధికారులు, సిబ్బంది అప్రమత్తం అయ్యారు. పాపవినాశనం, శ్రీవారి పాదాలకు వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసివేసారు. గోగర్భం, పాపవినాశనం పూర్తిగా నిండిపోయాయి.

# ఉపరాష్ట్రపతిపై అవిశ్వాసమా

రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సభలో అత్యంత పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఇండియా కూటమి పార్టీలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజ్యసభ ఛైర్మన్‌గా వ్యవహరించే ఉపరాష్ట్రపతిపై ఈ విధంగా అవిశ్వాసాన్ని ప్రకటించడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారి. ఈ తీర్మానం నెగ్గడానికి కావలసిన బలం విపక్షాలకు లేకపోయినా, పార్లమెంట్ విలువలను కాపాడడానికి, రాజ్యాంగ పరిరక్షణ, సభ్యుల హక్కుల కోసం ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (ఇన్‌ఛార్జి కమ్యూనికేషన్స్) జైరాం రమేశ్ అభిప్రాయాన్ని వెలిబుచ్చడం ఈ సందర్భంగా గమనించవలసి ఉంది. ఇది వ్యక్తులకు వ్యతిరేకంగా కాదని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటమని ఇండియా కూటమి నేతలు స్పష్టం చేస్తున్నారు. ఈ నిర్ణయం బాధాకరమే అయినా పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవిశ్వాసం పెట్టినట్టు ఇండియా కూటమి పేర్కొంది.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67 (బి) ప్రకారం కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ (రాజ్యసభ) తీర్మానం ద్వారా ఉపరాష్ట్రపతిని పదవి నుంచి తొలగించవచ్చు. అయితే తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు సభలోని సభ్యుల్లో మెజారిటీ ఆమోదించాల్సి ఉంటుంది. తీర్మానాన్ని ప్రతిపాదించడానికి కనీసం 50 మంది సభ్యులైనా ఉండాలి.అయితే ఇండియా బ్లాక్‌కు చెందిన 60 మందికి పైగా సభ్యులు ఈ తీర్మానంపై సంతకాలు చేశారు. సంతకాలు చేసిన వారిలో రాష్ట్రీయ జనతాదళ్, తృణమూల్ కాంగ్రెస్, సిపిఐ, జార్ఖండ్ ముక్తి మోర్చా, ఆమ్‌ఆద్మీ పార్టీ, డిఎంకె పార్టీలకు చెందిన ఎంపిలు ఉన్నారు. అయితే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, ఇతర పార్టీల ఫ్లోర్ లీడర్లు తీర్మానంపై సంతకాలు చేయలేదు. ఉపరాష్ట్రపతికి వ్యతిరేకంగా తీర్మానం ప్రతిపాదించడానికి ఈ ఏడాది ఆగస్టులో కూడా ప్రతిపక్షాలు ప్రయత్నించాయి. ఈ తీర్మానం రాజ్యసభతో పాటు లోక్‌సభలో కూడా ఆమోదం పొందవలసి ఉంటుంది. ఈ మేరకు ఉభయసభల్లో మెజారిటీని సాధించడం చాలా కీలకం. సాధారణంగా ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయినప్పుడు, దాని పాలనా సామర్థ్యాన్ని సవాల్ చేయడానికి ప్రతిపక్షాలకు రాజ్యాంగం కల్పించిన హక్కే అవిశ్వాస తీర్మానం. అవిశ్వాస తీర్మానం నెగ్గితే ప్రభుత్వం దిగిపోవాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ప్రభుత్వంపై అవిశ్వాసం కాదు, రాజ్యసభ ఛైర్మన్ అయిన ఉపరాష్ట్రపతి పక్షపాత వైఖరిపైన అవిశ్వాసం. మనదేశంలో సాధారణంగా లోక్‌సభలోనే ప్రభుత్వంపై లేదా ప్రధాన మంత్రి పైన లేదా కేబినెట్ మంత్రుల పైనా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం చూస్తుంటాం. అవిశ్వాస తీర్మానానికి సభ్యులు మద్దతు ఇచ్చిన తరువాత స్పీకర్ సెలవు మంజూరు చేయవచ్చు. రాజ్యసభలో ఎన్‌డీఏకి పూర్తి మెజారిటీ ఉందని.. ఈ తీర్మానాన్ని తిరస్కరించడం ఖాయమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు వ్యాఖ్యానించారు. 'రాజ్యసభ ఛైర్మన్ మనకు మార్గదర్శి. సభ సజావుగా నడిచేందుకు ఆయన చెప్పేది అందరూ వినాలి. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ఎల్లప్పుడూ ఛైర్మన్‌ను అవమానిస్తుంటాయి' అని ధ్వజమెత్తారు. విపక్షాలకు రాజ్యాంగ నియమాలు తెలియవని.. ఉపరాష్ట్రపతిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టరాదని బీజేపీ ఎంపీ దినేశ్ శర్మ అన్నారు. 67(బీ) అధికరణ ప్రకారం అభిశంసన తీర్మానం మాత్రమే ప్రవేశపెట్టాలని చెప్పారు. ధన్‌ఖడ్‌పై ఒత్తిడి తేవడానికి విపక్షం ప్రయత్నిస్తోందన్నారు. టీఎంసీ ఎంపీ సాగరిక ఘోష్ మాట్లాడుతూ.. ఈ తీర్మానం ఆమోదానికి తగిన సంఖ్యాబలం తమకు లేదని.. కానీ ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కోసం పోరాడేందుకు బలమైన సందేశంగా పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏ వ్యక్తిపైనా తమకు ఎలాంటి వ్యతిరేకతా లేదన్నారు.లోక్‌సభలోని నిబంధనలు ప్రకారం 16వ ఎడిషన్‌లోని రూల్ 198 లోని సబ్‌రూల్ (2). (3) కింద తీర్మానంపై చర్చ కోసం ఒకటి రెండు రోజులు కేటాయిస్తుంటారు. ఆ తరువాత దీనిపై ఓటింగ్‌లో తీర్మానానికి అనుకూలంగా మెజారిటీ సభ్యులు ఓటు వేస్తే అది ఆమోదం పొందుతుంది. మనదేశంలో ఈ అవిశ్వాస తీర్మానాలు ఎక్కువగా ప్రధాన మంత్రులపైనే జరిగాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు లోక్‌సభలో 27 అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టారు. కానీ వీటిలో ఏ ఒక్కటీ నెగ్గలేదు. అయితే 1979 జులైలో మొరార్జీదేశాయ్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టగా, దానిపై ఓటింగ్ జరగకముందే ఆయన ప్రధాని పదవికి రాజీనామా చేశారు. అయితే అధికారంలో ఉన్న ప్రభుత్వంపై సభలో ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానాలు మాత్రం మూడు సార్లు ఓడిపోయి ప్రభుత్వాలు పడిపోయాయి. భారత ప్రధానుల్లో ఇందిరాగాంధీ ఎక్కువ అవిశ్వాస తీర్మానాలను 15 వరకు ఎదుర్కొన్నారు. ఇందిరాగాంధీపై తొలి అవిశ్వాసాన్ని 1966లో ఆమె అధికారంలోకి రాగానే కమ్యూనిస్టు నేత హీరేంద్రనాథ్ ముఖర్జీ ప్రవేశపెట్టారు. కేవలం 61 మంది ఎంపిలే మద్దతు ఇవ్వగా, 270 మంది వ్యతిరేకించారు. 1966లోనే ఆమెపై రెండో అవిశ్వాసం వచ్చింది. తరువాత 1967, 1968( రెండు సార్లు), 1969, 1970, 1973, 1974 (రెండు సార్లు ), 1975 (రెండు సార్లు రెండోసారి ఎమర్జెన్సీ విధింపునకు కేవలం నెల రోజుల ముందు) 1976, 1978, 1981 (రెండు సార్లు), 1982 లో ఇందిరపై అవిశ్వాస తీర్మానాలు వచ్చాయి. 1976లో ఇందిర ప్రభుత్వంపై బిజెపి అగ్రనేత వాజ్‌పేయ్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినా, కేవలం 162 మంది మాత్రమే మద్దతు ఇచ్చారు. 257 మంది వ్యతిరేకించడంతో తీర్మానం వీగిపోయింది. స్వతంత్ర భారత చరిత్రలో మొట్టమొదటిసారి చైనా భారత యుద్ధం జరిగిన తరువాత 1963లో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జెబి కృపలానీ లోక్‌సభలో మొట్టమొదటిసారి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. నెహ్రూ మాదిరిగానే రాజీవ్ గాంధీ, విపి సింగ్, హెచ్‌డి దేవగౌడ, అటల్ బిహారీ వాజ్‌పేయ్, మన్మోహన్ సింగ్ ఒక్కొక్కసారి మాత్రమే అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కొన్నారు. దేశ చరిత్రలో 2023 ఆగస్టు వరకు 31 అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టినట్టు రికార్డయింది. అప్పటి ప్రధానులు లాల్‌బహదూర్ శాస్త్రి, పివి నరసింహరావు మూడేసి సార్లు, మొరార్జీ దేశాయ్, నరేంద్ర మోడీ రెండేసి సార్లు అవిశ్వాసాన్ని ఎదుర్కొన్నారు. 1999 ఏప్రిల్‌లో అప్పటి ప్రధాని వాజ్‌పేయ్ ఒకే ఒక్క ఓటు (269–270) తేడాతో అవిశ్వాస తీర్మానంలో ఓడిపోవలసి వచ్చింది. విపిసింగ్, హెచ్‌డి దేవెగౌడ కూడా అవిశ్వాసం తీర్మానంలో నెగ్గుకు రాలేకపోయారు. 2018, 2023లో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెండు సార్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినా బయటపడగలిగారు.

# అప్రూవర్‌గా బోరుగడ్డ

**గుంటూరు :** బోరుగడ్డ అనిల్ కుమార్ అప్రూవర్ గా మారుతున్నారా? అదే సేఫ్ అని భావిస్తున్నారా? లేకుంటే ఇబ్బందులు తప్పవని అనుకుంటున్నారా? వైసీపీ నుంచి ఆయనకు సహాయ నిరాకరణ ఎదురవుతోందా? అందుకే ఈ నిర్ణయానికి వచ్చారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గత ఐదేళ్ల వైసిపి హయాంలో బోరుగడ్డ అనిల్ కుమార్ విపరీతంగా చెలరేగిపోయారు. చిన్నా పెద్ద అన్న తేడా లేకుండా అందరిపై విరుచుకుపడేవారు. అసభ్య పదజాలాలతో దూషించేవారు. చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ లను లక్ష్యంగా చేసుకొని ఎంతకైనా తెగించి మాట్లాడేవారు. ఆయన సోషల్ మీడియాలో పెట్టిన పోస్టింగులు కూడా దారుణంగా ఉండేవి. అదే సమయంలో గత ఐదేళ్లలో ఆయన చేసిన అక్రమాలు కూడా ఎక్కువేనని తెలుస్తోంది. కూటమి అధికారంలోకి రావడంతో అవి ఒక్కొక్కటి బయటపడుతున్నాయి. ఓ చర్చి ఫాస్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరెస్టు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంతలో రాష్ట్రవ్యాప్తంగా ఆయనపై ఫిర్యాదులు పెరుగుతున్నాయి. ఇంకో వైపు చూస్తుంటే వైసీపీ నుంచి ఎటువంటి సాయం అందడం లేదు. విచారణలో షాక్ ట్రీట్మెంట్ ఇస్తున్నారు పోలీసులు. దీంతో ఒక్కో నిజాలు బయటకు వస్తున్నాయి.

అయితే అప్రూవర్ గా మారి సహకరిస్తే తాను బయటపడగలనని.. లేకుంటే ఇబ్బందికర పరిస్థితులు తప్పవని అనిల్ కుమార్ కు తెలుసు. అందుకే ఆయన ఆ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.బోరుగడ్డ అనిల్ కుమార్ పై రౌడీషీట్ కూడా ఉంది. న్యాయవాది అని కూడా చెప్పుకుంటారు. అయితే ఓ సాధారణ వ్యక్తి చంద్రబాబుతో పాటు పవన్ పై వ్యక్తిగత విమర్శలకు దిగడం అంత ఈజీ కాదు. ఆయన వెనుక పెద్దలు ఉన్నారు అన్నది ఒక అనుమానం. అనిల్ వ్యవహార శైలిపై రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఫిర్యాదులు కొనసాగుతున్నాయి. అయితే ఇదే పరిస్థితి కొనసాగితే తనకు జైలు జీవితమే గతి అవుతుందని బోరుగడ్డ భయపడుతున్నారట. ఇంత జరుగుతున్నా వైసిపి నుంచి న్యాయ సహాయం సైతం అందడం లేదు. దీంతో ఆయన దిక్కుతోచని స్థితికి చేరుకున్నారు. తన చుట్టూ ఉచ్చు బిగుస్తోందని.. దాని నుంచి తప్పించుకోవాలంటే అప్రూవర్ గా మారడమే మంచిదని ఆయన ఒక ఆలోచనకు వచ్చినట్లు సమాచారం.బోరుగడ్డ అనిల్ కుమార్ ఇద్దరు వ్యక్తుల పేర్లు వెల్లడించినట్లు ప్రచారం జరుగుతోంది. సోషల్ మీడియాలో భాను పెట్టి అనుచిత పోస్టుల వెనుక ఆ ఇద్దరు వ్యక్తులు ఉన్నారని విచారణలో పేర్కొన్నట్లు సమాచారం. ఆ ఇద్దరూ తాడేపల్లి కేంద్రంగానే రాజకీయాలు చేస్తారని.. బయటకు రారని బోరుగడ్డ పోలీసులకు చెప్పినట్లుగా తెలుస్తోంది. దీంతో బోరుగడ్డను మరింత లోతుగా విచారించే పనిలో పడ్డారు పోలీసులు. పనిలో పనిగా బోరుగడ్డను అప్రూవర్ గా మార్చి.. వైసీపీ కీలక నేతల చుట్టూ మరింత ఉచ్చు బిగించడమే లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగుతున్నట్లు సమాచారం.

## ఆకస్మిక మరణాలకు కొవిడ్ వ్యాక్సినే కారణమా

**ముంబై :** కోవిడ్19 మహమ్మారి రెండేళ్ల పాటు విలయతాండవం చేసింది.. కోట్లాది మంది ఈ వైరస్ బారిన పడగా.. లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే.. కరోనా మహమ్మారి వ్యాప్తి చెందిన తర్వాత.. భారతదేశంలో ఆకస్మిక గుండెపోటు కారణంగా మరణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే ఈ మరణాలకు కరోనా వ్యాక్సిన్ ప్రధాన కారణమని ప్రజల్లో అపోహ నెలకొంది.. కోవిడ్ వ్యాక్సిన్ గురించి ప్రచురించిన కొన్ని అధ్యయనాలతో ప్రజలు గుండె పోటు మరణాలకు అదే కారణమని భావిస్తున్నారు.. అయితే, దేశంలో గుండెపోటు కారణంగా ఆకస్మిక మరణాలకు కోవిడ్ వ్యాక్సిన్ ప్రధాన కారణం కాదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆకస్మిక మరణాలకు కరోనా వ్యాక్సిన్ కారణం కాదని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా అన్నారు. ఇందుకోసం భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) పరిశోధనలను కూడా ఆరోగ్య మంత్రి రాజ్యసభలో సమర్పించారు.దేశంలో గుండెపోటు కారణంగా ఆకస్మిక మరణాలకు కరోనా వ్యాక్సిన్ కారణం కాదని (ఐసీఎంఆర్) పరిశోధనలో పేర్కొంది. ఇలాంటి మరణాలకు 5 అంశాలు కారణమని నివేదికలో పేర్కొన్నారు. (ఐసీఎంఆర్) నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ 18 నుంచి 45 సంవత్సరాల వయస్సు గల ఆరోగ్యవంతమైన వ్యక్తులపై ఒక అధ్యయనం నిర్వహించింది.ఈ పరిశోధన 19 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 47 ఆసుపత్రులలో నిర్వహించింది. (ఐసీఎంఆర్) పూర్తిగా ఆరోగ్యంగా ఉన్న.. ఎటువంటి వ్యాధి లేని వ్యక్తులను పరిగణనలోకి తీసుకొని ఈ నివేదికను తయారు చేసింది. దీనిలో అక్టోబర్ 1, 2021 ? మార్చి 31, 2023 మధ్య తెలియని కారణాల వల్ల కొందరు హఠాత్తుగా మరణించినట్లు తెలిపింది. ఈ విశ్లేషణలో మొత్తం 729 ఆకస్మిక మరణాలు గురించి వివరించింది.కరోనా వ్యాక్సిన్‌తో దేశంలోని యువత, పెద్దలలో ఆకస్మిక మరణాల ప్రమాదం పెరగదని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఎఆఓఖీ) అధ్యయనం ద్వారా స్పష్టమైందని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా పార్లమెంటుకు తెలిపారు. కరోనా వ్యాక్సిన్ అటువంటి మరణాల సంభావ్యతను తగ్గిస్తుందని ఈ అధ్యయనం చూపిస్తుంది.గత కొన్నేళ్లుగా దేశంలో ఆకస్మిక మరణాలకు కరోనా వ్యాక్సిన్ కారణమనే భయాందోళనలను దృష్టిలో ఉంచుకుని (ఐసీఎంఆర్) ఈ పరిశోధనను నిర్వహించింది. (ఐసీఎంఆర్) తన పరిశోధనలో 19 రాష్ట్రాలు ? కేంద్రపాలిత ప్రాంతాలలో 47 ఆసుపత్రులలో ఈ పరిశోధనను నిర్వహించింది..పరిశోధన సమయంలో.. (ఐసీఎంఆర్) అకస్మాత్తుగా మరణించిన 729 కేసులను శాంపిల్స్‌గా తీసుకుంది.

అయితే మొత్తంగా 2916 నమూనాలు తీసుకోన్నారు.. కొందరు గుండెపోటు వచ్చిన తర్వాత బతికి ఉన్నట్లు తెలిపారు. ఒకటి లేదా రెండు డోస్‌ల కరోనా వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల ఎటువంటి కారణం లేకుండా ఆకస్మిక మరణం సంభవించే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని పరిశోధనలో వెల్లడైంది.కరోనా వ్యాక్సినేషన్ దుష్ప్రభావాలను గుర్తించేందుకు అడ్వర్స్ ఈవెంట్ ఫాలోయింగ్ ఇమ్యునైజేషన్ (ఏఈఎఫ్‌ఐ) పేరుతో ఒక నిఘా వ్యవస్థను కూడా రూపొందించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రి నడ్డా తెలిపారు. టీకా కేంద్రాలలో అనాఫిలాక్సిస్ కిట్‌లు అందుబాటులో ఉంచామన్నారు.. టీకా వేసిన తర్వాత, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా 30 నిమిషాల పాటు పరిశీలనలో ఉంచబడతారని వివరించారు.

# సెకండ్ ఇన్నింగ్స్‌లో కవిత...



**హైదరాబాద్ :** కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పాలిటిక్స్ లో మళ్లీ యాక్టివ్ అయ్యారు. జైలు నుంచి విడుదలైన తర్వాత కొంతకాలం పాటు విశ్రాంతి తీసుకున్నారు. అయితే కొద్దిరోజులుగా మళ్లీ రాజకీయం క్షేత్రంలోకి దిగారు. జాగృతితో పాటు పార్టీ నిరసన కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొంటున్నారు.రాష్ట్ర రాజకీయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మళ్లీ యాక్టివ్ అయ్యారు. లిక్కర్ కేసులో చాలా రోజుల పాటు జైల్లో ఉన్న ఆమె? ఆగస్టు నెలలో తీహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు. దాదాపు 160 రోజులకుపైగా జైలు జీవితాన్ని గడిపారు. జైలు నుంచి విడుదలైన తర్వాత? కవిత ఇంటికే పరిమితమయ్యారు. పలు అనారోగ్య సమస్యలు ఉండటంతో చికిత్స తీసుకోవటంతో పాటు విశ్రాంతి తీసుకున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు చెప్పాయి. అయితే ఇటీవలే మళ్లీ కవిత యాక్టివ్ అయ్యారు.తెలంగాణ జాగృతి ఏర్పాటుతో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన కవిత? టీఆర్ఎస్ లో కీలక నేతగా ఎదిగారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి పోటీ చేసి ఎంపీగా విజయం సాధించారు. అయితే 2019లో జరిగిన ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. ఈ పరిణామం ఆమెకే కాదు? బీఆర్ఎస్ పార్టీని కూడా ఉక్కిరిబిక్కిరి చేసింది. ఆ తర్వాత ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి కవిత విజయం సాధించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారు.జైలు నుంచి విడుదలైన తర్వాత కవిత ఏ దిశగా అడుగులు వేస్తారనే చర్చ జోరుగా జరిగింది. నిజానికి అరెస్ట్ కంటే ముందే? కొన్ని అంశాలపై కవిత దృష్టిపెట్టారు. ముఖ్యంగా బీసీ కుల గణన, మహిళ రిజర్వేషన్ అమలు వంటి అంశాలపై పోరాటం చేశారు. ఢిల్లీ వేదికగా కూడా దీక్షలు చేశారు. మరోవైపు లిక్కర్ కేసులో విచారణ వేగవంతమైంది. దీంతో ఈడీ అధికారులు? కవితను హైదరాబాద్ లో అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించిన సంగతి తెలిసిందే.జైలు నుంచి బయటికి వచ్చిన కవిత చాలా రోజుల పాటు ఇంటికే పరిమితమయ్యారు. అయికే కొద్దిరోజులుగా రాజకీయాల్లో యాక్టివ్ గా ఉంటున్నారు. ఉద్యమ సమయంలో ఏర్పాటు జాగృతి సంస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా? జిల్లాల వారీగా సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే చాలా జిల్లాల నేతలతో భేటీలు పూర్తయ్యాయి. త్వరలోనే జాగృతి కొత్త కమిటీలను కూడా ఏర్పాటు చేయనున్నారు.ఇక బీసీల కుల గణనపై కవిత ప్రధానంగా ఫోకస్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే? పూలే ఫ్రంట్ కూడా ఏర్పాటు చేశారు. అసెంబ్లీలోనూ పూలే విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం కులగణనపై డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అయితే బీసీ సంఘాల నేతలతో కలిసి వెళ్లిన కవిత?డెడికేటెడ్ కమిషన్ కు ప్రత్యేకంగా ఓ నివేదికను కూడా సమర్పించారు. బీసీ కుల గణనలో తీసుకోవాల్సిన చర్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు దక్కేలా, విద్య, ఉద్యోగాల్లో బీసీల రిజర్వేషన్లు పెంచేలా సిఫార్సులు చేయాలని కవిత విన్నవించారు.ఇదిలా ఉంటే? ప్రతిరోజు బీసీ సంఘాల నేతలతో కవిత సమావేశం అవుతూ వస్తున్నారు. బీసీల సమస్యలను అడిగి తెలుసుకుంటూ.. భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమాలపై సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. బీసీల హక్కుల కోసం భవిష్యత్తులో గల్లీ నుంచి దిల్లీ వరకు పోరాటం చేసే దిశగా కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లోనూ కవిత పాల్గొంటున్నారు. ఇటీవలే దీక్షా దివాస్ కు హాజరయ్యారు. ఇక ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావును అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించగా? అక్కడికి కూడా కవిత వెళ్లారు. హరీశ్ రావుతో పాటు ఇతర నేతలను పరామర్శించారు. రాష్ట్రంలోని రేవంత్ సర్కార్ ను టార్గెట్ చేస్తూ విమర్శల దాడిని కూడా పెంచుతున్నారు. తెలంగాణ తల్లి విగ్రహా మార్పుపై కూడా కవిత? ఫైర్ అయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సీఎం రేవంత్ రెడ్డికి తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ లోని విగ్రహం వద్ద కవిత వినూత్న నిరసన తెలిపారు. హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదని స్పష్టం చేశారు.ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్? కాంగ్రెస్ సర్కార్ పై దూకుడుగానే ముందుకెళ్తోంది. ఓవైపు కేటీఆర్, మరోవైపు హరీశ్ రావు? ప్రభుత్వంపై ప్రశ్నలవర్షం కురిపిస్తున్నారు. ఈ క్రమంలోనే?. కవిత కూడా రీ ఎంట్రీ ఇవ్వటంతో బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీసీల సమస్యలతో పాటు పార్టీపరంగా కూడా కీలక కార్యక్రమాలు చేపట్టే దిశగా కవిత కార్యాచరణ ఉండబోతుందని పలువురు చెబుతున్నారు. తద్వారా బీసీలను ఆకర్షించవచ్చని యోచిస్తున్నారు. ఇదే బీఆర్ఎస్ పార్టీకి కూడా మైలేజ్ పెంచే అవకాశం ఉంటుందని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి అంశాల వారీగా కవిత పోరాటం చేస్తారని తెలుస్తోంది..!

# కాక రేపుతున్న కృష్ణయ్య ఎంట్రీ

**హైదరాబాద్ :** తెలంగాణ కాషాయంలో కృష్ణయ్య ఎంట్రీ కాక రేపుతోంది. ఉన్నట్లుండి ఆయనకెందుకు ఎంపీ పదవి ఇచ్చినట్లు అని కొందరు రుసరుసలాడతున్నారట. ఇంకొందరికి ఆయనొస్తున్నారంటే బీసీ కోటాలో ఇంకో కాంపిటేటర్..మరో పవర్ సెంటర్ తయారవుతుందని గుబులు పట్టుకుందట.తెలంగాణ బీజేపీ లీడర్లకు ఆర్.కృష్ణయ్య గుబులు పట్టుకుందట. ఏపీ కోటాలో బీజేపీ సభ్యుడిగా రాజ్యసభకు నామినేట్ అయిన ఆర్.కృష్ణయ్య రాక..కమలం లీడర్లను కలవరపెడుతోందట. అసలే తెలంగాణకు చెందిన బీసీ నేత. ఆయనొస్తే తమకు ఎక్కడ కాంపిటేటర్ అవుతారోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ బీసీ నినాదం ఎత్తుకోవడంతో..పలువురు నేతలు రాష్ట్ర అధ్యక్ష పదవి మీద..పార్టీ పవర్‌లోకి వస్తే సీఎం పదవి ఇంకొందరు లీడర్లు బోలెడు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పుడున్న పోటీనే తలనొప్పిగా ఉందంటే..ఆర్.కృష్ణయ్య మరో పోటీదారుగా ఉంటారని ఇంటర్నల్‌గా చర్చ జరుగుతోందట.ఆర్.కృష్ణయ్య..బీసీ సంఘం నేతగా మంచి గుర్తింపు ఉన్న లీడర్. మొదట టీడీపీలో చేరి..ఎల్బీనగర్ నుంచి 2014లో ఎమ్మెల్యే అయ్యారు. అప్పుడు అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని ఆర్.కృష్ణయ్యను ముందు పెట్టి ఎన్నికలకు వెళ్లింది టీడీపీ. తర్వాత 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక జగన్ ఆయనను ఏపీ కోటాలో రాజ్యసభకు పంపారు. కూటమి అధికారంలోకి వచ్చాక..తన రాజ్యసభ సభ్యత్వానికి రిజైన్ చేసి.. ఇప్పుడు మళ్లీ ఏపీ కోటాలో బీజేపీ రాజ్యసభ సభ్యుడు అయ్యారు ఆర్.కృష్ణయ్య. ఇదే ఇప్పుడు తెలంగాణ బీజేపీలో కాక రేపుతోందట.ఆర్.కృష్ణయ్యను ఏపీ నుంచి రాజ్యసభకు పంపడాన్ని అక్కడ బీజేపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకించినట్లు సమాచారం. పార్టీ కోసం కష్టపడిన చాలా మంది నేతలు ఉండగా ఆర్.కృష్ణయ్యకు ఇవ్వడం ఏంటని అంతర్గతంగా అసంతృప్తిని తెలియజేసినట్టు తెలుస్తోంది. రాకరాక అవకాశం వస్తే పార్టీ నేతలకు కాకుండా కనీసం పార్టీ సభ్యత్వం లేని అతనికి ఇవ్వడం ఏంటని.. అది కూడా పొరుగు రాష్ట్రమైన తెలంగాణ వ్యక్తికి ఇవ్వడం ఏంటని ఏపీ బీజేపీ నేతలు మదనపడుతున్నట్లు తెలుస్తోంది. ఇటు తెలంగాణ కాషాయంలోనూ ఆర్.కృష్ణయ్య రాకపై ఆందోళన వ్యక్తం అవుతోందటఏపీ నుంచి ఆర్.కృష్ణయ్యకు రాజ్యసభ సీటు ఇవ్వడం ఏపీలోనే కాదు తెలంగాణలోనూ రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఆర్.కృష్ణయ్య వల్ల పార్టీకి ఉపయోగం లేకపోగా గతంలో ఆయన వల్ల పార్టీ తీవ్రంగా నష్ట పోయిందని వాపోతున్నారట నేతలు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ బీసీ సీఎంను ప్రకటిస్తే కనీసం మద్దతు తెలపకపోగా కేసీఆర్‌కు మద్దతిచ్చారని చర్చించుకుంటున్నారు కమలం లీడర్లు. హుజూరాబాద్ ఎన్నికల్లో బీసీ నేత అయిన ఈటల రాజేందర్ పోటీ చేస్తే..ఆయనకు మద్దతు ఇవ్వకుండా అధికార పార్టీకి సపోర్ట్ చేశారని గుర్తు చేస్తున్నారు. అలాంటి నేతను బీజేపీ లోకి తీసుకుని రాజ్యసభ సీటు ఇచ్చే అవసరం ఏమొచ్చిందని చర్చించుకుంటున్నట్టు సమాచారం. బీజేపీ జాతీయ నాయకత్వం బీసీలకే రాజ్యసభ సీటు ఇవ్వాలనుకుంటే అందులోనూ తెలంగాణ వ్యక్తికి ఇవ్వాలనుకుంటే చాలామంది బీజేపీకి చెందిన సీనియర్ నేతలు ఉండగా ఆర్.కృష్ణయ్యను తమ మీద రుద్దడం ఎంటన్న గుసగుసలు పార్టీ ఆఫీస్‌లో వినిపిస్తున్నాయి.తెలంగాణ బీజేపీ నేతలు ఈ స్థాయిలో ఆర్.కృష్ణయ్యపై అసహనం వ్యక్తం చేసేందుకు మరో కారణం కూడా లేకపోలేదు. తెలంగాణలో బీజేపీ బీసీ నాయకత్వానికి ముందు నుంచి ప్రాధాన్యత ఇస్తూ వస్తోంది. బీసీ నేత అయిన లక్ష్మణ్ పార్లమెంటరీ బోర్డు సభ్యుడితో పాటు యూపీ నుంచి రాజ్యసభకు పంపింది బీజేపీ హైకమాండ్. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని సీఎంను చేస్తామని కూడా ప్రకటించింది. తెలంగాణ బీజేపీలో బీసీ నేతలుగా ఈటల రాజేందర్, బండి సంజయ్‌ను ఎక్స్‌పోజ్ చేస్తూ వచ్చింది. బీజేపీ గెలిస్తే వీరిలోనే ఒకరు సీఎం అవుతారని కూడా పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు తెలంగాణకే చెందిన ఆర్.కృష్ణయ్యకు ఏపీ నుంచి రాజ్యసభ సీటు ఇచ్చినా డాక్టర్ లక్ష్మణ్ లాగా తెలంగాణలోనే ఆయనను యాక్టీవ్ చేసే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది.ఇప్పుడిదే తెలంగాణ బీజేపీ నేతల్లో ఆందోళన కలిగిస్తుందట. బీసీ నేతగా ఇప్పటికే ఎస్టాబ్లిష్ అయిన ఆర్.కృష్ణయ్య బీజేపీలో యాక్టీవ్ అయితే బీజేపీలోనే బీసీ నేతల స్థానాలకు ఇబ్బంది వస్తుందని ఆందోళన చెందుతున్నట్లు టాక్. దీనికి తోడు ప్రధాని మోదీ తనతో స్వయంగా మాట్లాడారని..తెలంగాణ బీజేపీలో యాక్టీవ్‌గా ఉండాలని కోరారని ఆర్.కృష్ణయ్య సన్నిహితుల దగ్గర చెప్పుకుంటున్నట్టు సమాచారం.తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే తమ నేత సీఎం అవుతారని అందుకే తెలంగాణలో యాక్టీవ్ కావాలని మోదీ సూచించారని ఆర్.కృష్ణయ్య అనుచరులు చెప్పుకోవడం చర్చనీయాంశం అవుతోంది. ఒకే ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆర్.కృష్ణయ్య..రెండుసార్లు వరుసగా రాజ్యసభకు వెళ్లారు. ఇప్పుడు బీసీ కార్డ్‌తో తెలంగాణ బీజేపీలో కాక రేపుతున్నారు. చూడాలి మరి ఆర్.కృష్ణయ్య ఎఫెక్ట్ తెలంగాణ బీజేపీలో ఎంత వరకు ఉంటుందో.

# ఇంటి వద్దకు పౌర సేవలు

**నల్గొండ :** తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు శుభవార్త చెప్పింది. పౌరసేవలను మరింత సులభతరం చేయనుంది. సరికొత్త మొబైల్ యాప్ ను అందుబాటులోకి తేనుంది. దీని ద్వారా పౌరులకు సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యమని ప్రభుత్వం చెబుతోంది. ఈ యాప్‌తో ఇంటి వద్దే పౌర సేవలు అందనున్నాయి.తెలంగాణ ప్రజలు ఇంటి నుంచే పౌరసేవలు పొందేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందుకోసం ప్రత్యేకంగా మీసేవ యాప్‌ను ఐటీశాఖ సిద్ధం చేసింది. ఈ యాప్ ద్వారా దాదాపు 150 రకాల పౌర సేవలను పొందవచ్చు. హైదరాబాద్ మెట్రో స్టేషన్లు, షాపింగ్ మాల్స్, కలెక్టరేట్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ఇంటరాక్టివ్ కియోస్క్ ద్వారా కూడా ప్రజలు పౌర సేవలు పొందవచ్చు. డిజిటల్ పెళ్లిళ్లు, అఫిడివిట్లు, సర్టిఫికెట్లు ప్రింట్ తీసుకునే అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తోంది.మీసేవలో తెలంగాణ ప్రభుత్వం కొత్త సర్వీసులను చేర్చింది. దివ్యాంగుల గుర్తింపు కార్డులు, వృద్ధుల సంక్షేమ కేసుల పర్యవేక్షణ, సదరం సర్టిఫికెట్ల జారీ, టూరిజం హోటల్స్, ప్యాకేజీల బుకింగ్, పర్మిట్ల రెన్యూవల్, కొత్తవి జారీ చేయటం, వాల్టా చట్టం కింద చెట్ల తొలగింపు, తరలించేందుకు అనుమతులకు సంబంధించిన సర్వీసులను మీసేవలో చేర్చింది. ఈ నిర్ణయంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధ తప్పింది.గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ విప్లవానికి రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ.300కే ఇంటర్‌నెట్ కనెక్షన్ అందుబాటులోకి తీసుకురానుంది. లక్షల ఇళ్లకు దశలవారీగా ప్రభుత్వం ఇంటర్ నెట్ సౌకర్యం కల్పించనుంది. ఈ కనెక్షన్ తీసుకుంటే వర్చువల్ నెట్‌వర్క్‌తో పాటు.. టెలిఫోన్, తెలుగు ఓటీటీలను ప్రజలు చూడటానికి వీలుంటుంది. మొదటి దశలో నారాయణపేట, సంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లోని 2,096 పంచాయతీల్లో దీన్ని అమలు చేయనున్నారు.ఈ కనెక్షన్ తీసుకుంటే ప్రతి ఇంట్లో ఉన్న టీవీనే కంప్యూటర్‌గా మారుతుందని అధికారులు చెబుతున్నారు. 20 ఎంబీపీఎస్ స్పీడ్‌తో కనెక్షన్ ఇస్తారని చెబుతున్నారు. ఈ కనెక్షన్ ద్వారా చెల్లింపులు కూడా చేయవచ్చని.. గ్రామంలోని అన్ని కార్యాలయాలను, స్కూళ్లకు కూడా కనెక్షన్ ఇవ్వనున్నట్లు అధికారులు వివరిస్తున్నారు. టీవీనే కంప్యూటర్‌గా మారుతుంది కాబట్టి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే అవకాశముంది. ఈ కనెక్షన్ తీసుకునేవారితో హైదరాబాద్ నుంచే ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడే వీలు కలుగుతుందని.. అధికారులు చెబుతున్నారు. ప్రతి గ్రామంలోనూ జంక్షన్లు, ఇతర చోట్ల కూడా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి.. ఫైబర్ నెట్‌తో అనుసంధానం చేయబోతున్నారు. ఇవి ప్రతి పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానమవుతాయని అధికారులు వివరిస్తున్నారు.

# కాజీపేట రైల్వే స్టేషన్ చూడతరమా...

**వరంగల్ :** తెలుగు రాష్ట్రాల్లో పలు రైల్వే స్టేషన్ల రూపు రేఖలు మారిపోతున్నాయి." అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" రైల్వే శాఖ? ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలను అందించేందుకు అభివృద్ధి పనులు చేపట్టింది. ఇందులో భాగంగా కాజీపేట్ రైల్వే స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయి.రైల్వే ప్రయాణీకులకు సరికొత్త అనుభూతితో పాటు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే లక్ష్యంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులను భారత రైల్వే చేపడుతోంది. ఇందుకోసం " అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" ను తీసుకొచ్చింది. ఈ స్కీమ్ లో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న కాజీపేట్ రైల్వే స్టేషన్ రూపురేఖలను మార్చేలా మాస్టర్ ప్లాన్ రూపొందించింది. మొత్తం 24.5 కోట్ల రూపాయలతో కాజీపేట్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరగనున్నాయి. అయితే ఇందుకు సంబంధించిన డిజైన్ ఫొటోలను దక్షిణ మధ్య రైల్వే విడుదల చేసింది.అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ లో భాగంగా కాజీపేట్ రైల్వే జంక్షన్ స్టేషన్ ను ఆధునాతన స్టేషన్ గా మార్చబోతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. రైల్వే స్టేషన్ ముఖద్వారాల అభివృద్ధి, ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారాలను ఈ స్కీమ్ లో భాగంగా ఏర్పాటు చేయనున్నారు. స్టేషన్ ఆవరణలో పచ్చదనాన్ని పెంచడం, ల్యాండ్ స్కేపింగ్ వంటి వాటిని అభివృద్ధి చేస్తారు. పార్కింగ్ కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు.మరోవైపు యాదాద్రి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయబోతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.దీనికి సంబంధించిన ప్రతిపాదిత డిజైన్‌ను విడుదల చేసింది. ఆలయం రూపం వచ్చేలా యాదాద్రి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. రూ.24.5 కోట్లతో పనులు చేపట్టనున్నారు.రైల్వే స్టేషన్ల అప్‌గ్రేడేషన్ ప్రక్రియలో భాగంగా.. తెలంగాణలో మొత్తం 39 స్టేషన్లను రైల్వేశాఖ గుర్తించింది. వీటిని పూర్తిగా ఆధునీకరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో తెలంగాణ నుంచి 21 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో భాగంగా? స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, స్టేషన్లో స్వచ్ఛత ఉండేలా చూడటం, ప్రయాణికుల వెయిటింగ్ హాల్స్ , టాయిలెట్స్, లిఫ్ట్లు, ఎస్కలేటర్లు, ఉచిత వై-ఫై సదుపాయాన్ని కల్పిస్తారు.అభివృద్ధి చేసే రైల్వే స్టేషన్లలో స్థానిక ఉత్పత్తులకు సరైన గుర్తింపు కల్పించేందుకు 'వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్' షాపులను కూడా ఏర్పాటు చేయనున్నారు. ప్రయాణికులకు అవసరమైన సమాచారం అందించే వ్యవస్థలు, ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, స్టేషన్ ముందు, వెనక భాగాల్లో మొక్కల పెంపకం, చిన్న గార్డెన్లు వంటివి ఏర్పాటు చేస్తారు.

# భూమికి భూమి కోరుతున్న ఓరుగల్లు రైతులు

**వరంగల్ :** వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు భూ సేకరణ ప్రక్రియ ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. ఇప్పటికే ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు అవసరమైన 253 ఎకరాలు సేకరించేందుకు ప్రభుత్వం రూ.205 కోట్లు విడుదల చేస్తూ నవంబర్ 17న ఉత్తర్వులు జారీ చేయగా.. రైతులు భూమి కావాలని పట్టుబడుతున్నారు.వరంగల్ విమానాశ్రయ వ్యవహారం మొదటికొచ్చింది. భూమికి భూమి పరిహారం కావాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ మార్కెట్ రేట్ ప్రకారం నామ్ కే వాస్తే అన్నట్టుగా పరిహారం ఇచ్చి భూములు లాక్కునే ప్రయత్నాల్లో ఉందని మండిపడుతున్నారు. ఈ మేరకు ఇదే విషయమై మంగళవారం వరంగల్ ఆర్డీవో ను కలిసిన కొందరు రైతులు.. భూమికి భూమి ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. లేదంటే తాము ఎయిర్ పోర్టు పునరుద్ధరణ కోసం తమ జీవనాధారమైన సాగు భూములను వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దీంతో వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు భూ సమస్య మళ్లీ మొదటికి వచ్చినట్లయింది.మామునూరు విమానాశ్రయానికి గతంలో మొత్తంగా 1,875 ఎకరాల స్థలం ఉండేది. ఈ స్థలంలో 6.6 కి.మీ రన్ వే, పైలట్, సిబ్బంది క్వార్టర్స్, పైలట్ శిక్షణ కేంద్రం, ఒకటి కన్నా ఎక్కువ టెర్మినళ్లు ఉండేవి. కానీ విమానాశ్రయానికి చెందిన 468 ఎకరాల భూమిలో మామునూరు టీజీఎస్పీ ఫోర్త్ బెటాలియన్, పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేశారు.మరో 700 ఎకరాల్లో ప్రభుత్వ డెయిరీ ఫాం నిర్మించారు. దీంతో మిగిలిన స్థలం చుట్టూ రక్షణగా ఇటీవల ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ప్రహరీ నిర్మించారు. ఇక మిగిలిన దాంట్లో విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడానికి 943.14 ఎకరాల భూమి అవసరం కాగా ప్రస్తుతం 696.14 ఎకరాల భూమి మాత్రమే అందుబాటులో ఉంది. ఇక ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు అదనంగా 253 ఎకరాల భూమి కావాలని అధికారులు గతంలోనే గుర్తించారు. ఈ మేరకు గుంటూరుపల్లి, నక్కలపల్లి, గాడిపల్లి గ్రామాల శివారులో భూమిని సేకరించేందుకు అప్పట్లోనే సన్నాహాలు చేశారు. కానీ గత బీఆర్ఎస్ సర్కారు దాదాపు పదేళ్ల పాటు నాన్చుతూ రాగా.. ఆ సమస్య అలాగే ఉండిపోయింది. ఫలితంగా మామునూరు ఎయిర్ పోర్టు కాగితాలకే పరిమితం అయింది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మామునూరు ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు ఒక అడుగు ముందుకు వేసింది. ఈ మేరకు భూసేకరణ ప్రక్రియ చేపట్టాల్సిందిగా ఆఫీసర్లకు ఆదేశాలు ఇచ్చింది. కానీ ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు కావాల్సిన భూమిలో నక్కలపల్లి, గుంటూరుపల్లి, గాడిపల్లి గ్రామాలకు చెందిన 233 మంది రైతులకు సంబంధించిన వ్యవసాయం, అసైన్డ్ భూములు, లే అవుట్ ప్లాట్లు, 13 నివాస గృహాలున్నాయి.దీంతో ప్రభుత్వం భూ సేకరణ ప్రక్రియలో భాగంగా కొద్దిరోజుల కిందట జిల్లా మంత్రి కొండా సురేఖ, ఎంపీ కడియం కావ్య, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, తదితర నేతలు, ఆఫీసర్లతో కలిసి నవంబర్ 7వ తేదీన ఆ మూడు గ్రామాల రైతులు, ప్రజలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తమకు భూమికి బదులు భూమి ఇవ్వాల్సిందేనని అక్కడి రైతులు ముక్త కంఠంతో స్పష్టం చేశారు.దీంతో భూ నిర్వాసితులకు తగిన న్యాయం చేస్తామని మంత్రి కొండా సురేఖ, ఇతర నేతలు వారికి హామీ ఇచ్చారు. కానీ ఆ తర్వాత భూముకి భూమి ఇవ్వాల్సిన ప్రభుత్వం భూ సేకరణ కోసం నవంబర్ 17న 205 కోట్లు రిలీజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో అక్కడి రైతులు గందరగోళంలో పడ్డారు.వాస్తవానికి ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు కొంతమంది రైతులు మాత్రమే భూములకు బదులు పరిహారం తీసుకునేందుకు అంగీకారం తెలిపినట్లు తెలిసింది. మెజారిటీ రైతులు మాత్రం పరిహారానికి ఒప్పుకోక, వాళ్లంతా భూమికి భూమి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు భూసేకరణను ఫండ్స్ రిలీజ్ చేసినప్పటి నుంచి ఆఫీసర్ల చుట్టూ తిరుగుతున్నారు. కాగా తమ భూములు ఎకరానికి ఐదారు కోట్లు పలుకుతున్నాయని, కానీ ప్రభుత్వ మార్కెట్ వాల్యూ నాలుగైదు లక్షలు మాత్రమే ఉందని అక్కడి రైతులు చెబుతున్నారు.

ఆ రేటు ప్రకారం ప్రభుత్వం పరిహారాన్ని ఆరు రెట్లు పెంచి ఎకరానికి 24 లక్షల కంటే ఎక్కువ ఇచ్చే అవకాశం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదారు కోట్లు పలికే భూమికి 24 లక్షలు ఇస్తామంటే తాము భూములు వదులుకునే ప్రసక్తే లేదని అన్నదాతలు స్పష్టం చేస్తున్నారు. గతంలో సెంట్రల్ జైల్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని ఇస్తామని హామీ ఇచ్చారని, కనీసం ఆ భూమినైనా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. .భూమికి బదులు భూమి ఇవ్వకుంటే తాము సాగు చేసుకుంటున్న ల్యాండ్స్ ను వదులుకునే ప్రసక్తే లేదని తేల్చి చెబుతున్నారు.

అలా కాదని బలవంతంగా భూములు తీసుకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నారు. దీంతో మామునూరు ఎయిర్ పోర్టు పునరుద్ధరణకు ఇన్నాళ్లుగా సవాల్ గా మారిన భూ సమస్యే మళ్లీ తిరగబడినట్లైంది. ఇప్పటికే ఎయిర్ పోర్టు పునరుద్ధరణను పూర్తి చేస్తామని చెప్పుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మరి ఈ భూసేకరణ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

## సివిల్స్‌లో సత్తా చాటిన
# అభయ హస్తం అభ్యర్థులు

**హైదరాబాద్ :** యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మొదటిసారిగా రాష్ట్రం నుంచి సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్కు ప్రిపేర్ అవుతున్న పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్స్ అభ్యర్థులకు చెక్కులు పంపిణీ చేశారు.రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్ ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్ధిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల ఆంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రాఠ్వెంకి సుధాకర్ సివిల్స్ మెయిన్స్ క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు.తెలంగాణ నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులందరికీ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఎంపిక కావడం పట్ల సీఎం అభినందనలు తెలిపారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్స్ సాధించేలా తదుపరి దశల్లోనూ అభ్యర్థులు రాణించాలని సీఎం ఆకాంక్షించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం గతంలో హామీ ఇచ్చారు.యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్ 2024 ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ బీజూబఇనీనిశ్రీతినివ.నితిఇ.తిని, బీజూబఇ.ఐనీల.తినిలో చూసుకోవచ్చు. మెయిన్ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇప్పుడు ఇంటర్వ్యూ రౌండ్ కు హాజరు కావాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూ షెడ్యూల్ ను త్వరలోనే వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నారు. అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రధాన కార్యాలయం, ధోల్పూర్ హౌస్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ-110069లో ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది.


# నాగబాబుకు సినిమాటోగ్రఫీ మంత్రి..?

**విజయవాడ :** రాజ్యసభకు వెళ్లాలని అనుకున్న మెగా బ్రదర్ ఆశలకు ఇప్పట్లో అవకాశం లేకపోవడంతో ఏపీ మంత్రి వర్గంలోకి వస్తున్నారా? తన రెండో అన్నయ్య, మెగా బ్రదర్ నాగబాబును ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలోకి జనసేనాని, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తీసుకు వస్తున్నారా? అంటే 'అవును' అని వినబడుతోంది. మరి నాగబాబుకు ఏ మంత్రి పదవి ఇస్తున్నారో తెలుసా? ఏపీ కేబినెట్‌లోకి నాగబాబు అని ప్రకటన విడుదల చేశారు. అంటే నాగబాబుకు మంత్రి పదవి ఇస్తున్నట్లు ప్రకటించారు. శాఖ మాత్రం కేటాయించలేదు. ఆయనకు కేటాయించనున్న శాఖపై ఉత్కంఠ నెలకొంది.మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించినప్పుడు కావచ్చు... తమ్ముడు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని మొదలు పెట్టినప్పుడు కావచ్చు... మెగా అభిమానులతో నిత్యం టచ్‌లో ఉంటూ పార్టీని బలోపేతం చేసిన వ్యక్తి నాగబాబు. గత ఎన్నికల్లో జనసేన తరఫున అనకాపల్లి ఎంపీగా ఆయన పోటీ చేస్తారని బలంగా వినిపించింది. అయితే, పొత్తులో భాగంగా ఆ సీటును బిజెపికి త్యాగం చేయడంతో అప్పట్లో నాగబాబు ప్రత్యక్ష రాజకీయాలలో పోటీ చేయలేకపోయారు.నకాపల్లి ఎంపీ సీట్లు త్యాగం చేసిన అన్నయ్య నాగబాబును రాజ్యసభకు పంపించాలని పవన్ కళ్యాణ్ భావించారని వినిపించింది.

కానీ, ఇప్పుడు ఆ అవకాశం కూడా లేదు. దాంతో అన్నయ్యను ఏపీ మంత్రిని చేయాలని పవన్ డిసైడ్ అయ్యారు. నాగబాబుకు ఏపీ సినిమాటోగ్రఫీ శాఖను ఇస్తున్నారని సమాచారం అందుతోంది.ప్రస్తుతం ఏపీ సినిమాటోగ్రఫీ శాఖ కందుల దుర్గేష్ దగ్గర ఉంది. దాంతో పాటు ఏపీ టూరిజం శాఖ కూడా ఆయన దగ్గర ఉంది. ఆ రెండిటిలో దుర్గేష్ దగ్గర టూరిజం ఉంచి సినిమా శాఖను నాగబాబుకు ఇవ్వనున్నారట. మరో వైపు సినిమాటోగ్రఫీ లేదంటే గనుల శాఖ ఇవ్వొచ్చని ప్రచారం జరుగుతోందిస్టార్ హీరోల సినిమాలు, భారీ బడ్జెట్ సినిమాలు విడుదలకు ముందు రెండు తెలుగు రాష్ట్రాల్లో సినిమాటోగ్రఫీ శాఖ ప్రస్తావన వస్తుంటుంది. టికెట్ రేట్లు పెంచుతూ జీవో విడుదల చేయాల్సింది సినిమాటోగ్రఫీ శాఖ దగ్గరకు నిర్మాతలు, దర్శకులు, హీరోలు వెళుతున్నారు. సినిమా వర్గాల్లో సినిమాటోగ్రఫీ శాఖకు విలువ ఉంటుంది.

# బైక్ లారి ఢీకొని ఇద్దరు మృతి

**నాగర్ కర్నూలు :** నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం రేవల్లి స్టేజ్ సమీపంలో బుధవారం రాత్రి జడ్చర్ల కోదాడ జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం, ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్ ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన (రాంప్రకాష్, లవకుష్) కార్మికులుగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# హైదరాబాద్‌లో ఆపరేషన్ రెడ్ ఐ

**హైదరాబాద్ :** అమ్మ గర్భం నుంచి మొదలు పెడితే షాపింగ్ మాల్ లో డ్రెస్సులు మార్చుకునే వరకు.. ఎక్కడ కూడా అమ్మాయిలకు సేఫ్టీ లేకుండా పోతోంది. ఆడపిల్ల అని తెలియగానే అమ్మ గర్భంలోనే చిదిమేస్తున్న ఉదంతాలు.. షాపింగ్ మాల్స్ లో సీక్రెట్ కెమెరాలు పెట్టి అమ్మాయిల ప్రైవేట్ వీడియోలు తీసే దారుణాలు ఇటీవల కాలంలో పెరిగిపోయాయి. వరుసగా ఫిర్యాదులు రావడంతో పోలీసులు ఈ విషయంపై తీవ్రంగా దృష్టి సారించారు. హైదరాబాద్ మహానగరంలో షాపింగ్ మాల్స్ చాలా ఎక్కువగా ఉంటాయి. ఇక్కడ వస్తువుల నుంచి మొదలుపెడితే దుస్తుల వరకు కొనుగోలు చేయడానికి చాలామంది మహిళలు వస్తుంటారు. ఇందులో రకరకాల వయసు వాళ్ళు ఉంటారు. దుస్తులు తమకు సరిపోయాయో లేదో చూసుకోవడానికి వారు ట్రయల్స్ రూమ్ కి వెళ్తుంటారు.. అయితే కొన్ని షాపింగ్ మాల్స్ లో ట్రయల్ రూమ్స్ లో దుర్మార్గులు సీక్రెట్ కెమెరాలు ఏర్పాటు చేస్తుంటారు.. అందులోకి వెళ్లి దుస్తులు మార్చుకునే సమయంలో అమ్మాయిలకు సంబంధించిన ప్రైవేట్ వీడియోలను సీక్రెట్ గా రికార్డ్ చేస్తుంటారు. ఆ దృశ్యాలను పెద్దల చిత్రాలు, అశ్లీల దృశ్యాలు ప్రదర్శించే సైట్ లకు విక్రయిస్తుంటారు. దీనివల్ల ఆ మహిళల వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లడమే కాకుండా, వారిపై చెడు అభిప్రాయం కలిగేలా చేస్తుంది. అయితే ఈ తరహా ఘటనలు ఇటీవల కాలంలో పెరిగిపోవడం.. ఫిర్యాదులు కూడా ఎక్కువవడంతో హైదరాబాదు నగర పోలీసులు రంగంలోకి దిగారు. సీక్రెట్ కెమెరాల వ్యవహారానికి చెక్ పెట్టేందుకు "యాంటీ రెడ్ ఐ" ఆపరేషన్ కు శ్రీకారం చుట్టారు.యాంటీ రెడ్ ఐ ఆపరేషన్ ద్వారా హైదరాబాద్ నగర పోలీసులు.. స్టార్ హోటల్స్, లాడ్జిలు, షాపింగ్ మాల్స్, పబ్బులు, హాస్టళ్లు, హాస్పిటళ్లలో ఎక్కడ సీక్రెట్ కెమెరాలు ఉన్నా గుర్తిస్తారు. దీనికోసం ఏకంగా 2000 మంది నేషనల్ సర్వీస్ స్కీమ్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. వీరంతా కూడా షీ టీమ్స్ తో కలిసి డిటెక్టర్ తో తనిఖీలు చేపడతారు. ఈ డిటెక్టర్ బగ్ ను గుర్తిస్తుంది. సీక్రెట్ కెమెరా ఎక్కడ ఏర్పాటు చేసిందో చెప్పేస్తుంది. ఇటీవల గుడివాడలోని ఇంజనీరింగ్ కాలేజీలో అమ్మాయిలు క్యాంపస్ లో సీక్రెట్ కెమెరాలు ఏర్పాటు చేసిన ఉదంతం వెలుగులోకి రావడంతో ఒక్కసారిగా సంచలనం కలిగింది. ఆ తర్వాత గతంలో హైదరాబాదులోని స్టార్ హోటల్ లో సీక్రెట్ కెమెరా ఏర్పాటు చేసి.. దృశ్యాలు చిత్రీకరిస్తున్న ఘటన కలకలం రేపింది. ఇవే కాదు సరిగ్గా కొన్ని సంవత్సరాల క్రితం కేంద్రమంత్రి స్మృతి ఇరానికి కూడా ఇలాంటి అనుభవమే ఎదురయింది.

దీంతో నాటి నుంచి సీక్రెట్ కెమెరాల నిరోధానికి ఏకంగా ఒక ఉద్యమమే నడుస్తోంది. తాజాగా హైదరాబాద్ నగరంలో సీక్రెట్ కెమెరాలు అనేవి లేకుండా చేసేందుకు పోలీసులు యాంటీ రెడ్ ఐ అనే ఆపరేషన్ చేపడుతున్నారు. ఇది గనక విజయవంతం అయితే అమ్మాయిలకు అన్ని ప్రాంతాలు సేఫ్ గా ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. ఈ దిశగా ప్రభుత్వం నుంచి కూడా సహాయ సహకారాలు అందుతున్న నేపథ్యంలో మరింత వేగంగా ఆపరేషన్ నిర్వహిస్తామని పోలీసులు వివరిస్తున్నారు.

# మంగపేటకు పులి...

**వరంగల్:** ప్రస్తుతం శీతాకాలం.. అడవులు ఆకు రాల్చుతున్నాయి. క్రూర మృగాలకు ఆహారం లభించడం లేదు. పైగా అవి సంక్రమణ దశలో ఉండడంతో పులులు బయటికి వస్తున్నాయి. జనసంచారం ఉన్న ప్రాంతాల మీద పడుతున్నాయి. మనుషుల మీద దాడులు చేస్తున్నాయి. పశు సంపదపై పడి ప్రాణాలు తీస్తున్నాయి. తమ ఆకలి తీర్చుకుంటున్నాయి. ఇదే సమయంలో తమకు సరైన జోడి కోసం వెతుక్కుంటున్నాయి. ఇటీవల మహారాష్ట్ర లోని తడోబా ప్రాంతం నుంచి పులులు తెలంగాణ రాష్ట్రానికి వచ్చాయి. ఆదిలాబాద్ జిల్లాలో ప్రవేశించాయి. ఈ సందర్భంగా ఒక మేకల కాపరిపై దాడి చేసేందుకు ఓ పులి యత్నించింది. అతడు గట్టిగా కేకలు వేయడంతో పారిపోయింది. ఇంక మరో ఘటనలో ఓ వ్యక్తిని పులి గాయపరిచింది. ఇంకో చోట చంపేసింది. మరో ప్రాంతంలో ఓ వ్యక్తిని చంపడానికి పులి ప్రయత్నించగా.. అతడి భార్య చాకచక్యంగా పులి బారి నుంచి కాపాడింది. ఈ సంఘటనలు మర్చిపోకముందే తెలంగాణ రాష్ట్రంలో పులి సంచారం కలకాలం సృష్టిస్తోంది.తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా వెంకటాపురం గోదావరి సరిహద్దుల్లో కొద్దిరోజులుగా పోలీస్ సంచరిస్తోంది. సమీప ప్రాంత ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. ఈ ప్రాంతంలో ఇటీవల విస్తారంగా మిరప తోటలు సాగు చేశారు. అవి పూత, కాత దశలో ఉన్నాయి. అత్యంత ఏపుగా పెరిగాయి. ఈ క్రమంలో పులి ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదు గాని.. ఈ ప్రాంతంలో సంచరిస్తోంది. ఇటీవల ఈ ప్రాంతానికి చెందిన ఓ రైతు తన మిరప పొలానికి నీరు పెట్టడానికి ఉదయాన్నే వెళ్ళాడు. ఆ సమయంలో ఆ పులి అతడి మిరప తోట నుంచి బయటికి వెళ్లడం కనిపించింది. దీంతో అతడు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చాడు. రంగంలోకి దిగిన అటవీశాఖ అధికారులు గోదావరి సమీప ప్రాంతాల్లోని మిరప తోటలకు చేరుకున్నారు. అక్కడ పులి అడుగుజాడలను గుర్తించారు. అయితే పులి నడిచిన విధానాన్ని బట్టి అది మంగపేట వైపు వెళ్ళిందని తెలుస్తోంది. ఇదే క్రమంలో సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.. మంగపేట కూడా పూర్తి దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న మండలం. ఇది ములుగు ప్రాంతానికి సమీపంలోనే ఉంటుంది. ఇక్కడ కూడా క్రూరమృగాలు సంచరిస్తుంటాయి. పులి ఇటు వైపు వచ్చిందన్న సమాచారంతో మంగపేట ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. బయటికి వెళ్లాలంటే వణికి పోతున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో జోరుగా మిరప తోటలో కలుపుతీత పనులు, మిరపకాయలు కోసే పనులు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పులి సంచారం వార్తలు రావడంతో రైతుల్లో కలవరం మొదలైంది. ఒంటరిగా కాకుండా గుంపుగానే వెళ్తున్నారు.

## రాజమండ్రి - ఢిల్లీకి
# విమాన సర్వీసులు ప్రారంభం

**రాజమండ్రి** రాజమండ్రిలో మధురపూడి విమానాశ్రయం నుంచి ఢిల్లీకి గురువారం నుండి విమాన సర్వీసులు ప్రారంభం అయ్యాయి ఈ సర్వీస్ లను కేంద్ర విమానాలు శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు.. 6ఇ 364 ఇండిగో విమాన సర్వీసు నేటి నుంచి రోజూ రాకపోకలు సాగించనుంది. ఈవిమానం ఉదయం 6.30గం.కు ఢిల్లీ నుంచి మధురపూడికి, ఇక్కడి నుంచి ఉదయం 9.30గం.లకు ఢిల్లీకి బయలుదేరుతుందని అధికారులు చెప్పారు. ఇప్పటికే రాజమండ్రి నుంచి ముంబైకి విమాన సర్వీసులు ప్రారంభం కాగా, తాజా సర్వీసుతో ఉభయ గోదావరి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు...ఈ కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేల రెడ్డి వాసు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జ్యోతుల నెహ్రూ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## విడుదల రజనీ అడ్డంగా బుక్కైనట్టేనా

**గుంటూరు :** సైబరాబాద్‌లో చంద్రబాబు నాటిన మొక్కను సార్ అంటూ..పొలిటికల్ స్క్రీన్ మీద అడుగు పెట్టిన ఆమె అనతికాలంలో..అందలమెక్కారు. మొదటిసారి ఎమ్మెల్యే అయి..గత వైసీపీ హయాంలో మంత్రిగా పనిచేశారు విడదల రజని. ఐదేళ్ల ఎమ్మెల్యేగా ఉండి, రెండేళ్ల మంత్రి పదవిలోనే కొనసాగినా..అంతలోపే లెక్కలేనన్ని ఆరోపణల పాలయ్యారు. పవర్‌లో ఉన్నప్పుడే రజనిపై తీవ్రస్థాయిలో అలిగేషన్స్ వచ్చాయి. కూటమి అధికారంలోకి వచ్చాక చిలకలూరిపేటలో రజని కరప్షన్ ఫైల్స్ బయటికి వస్తున్నాయి.చిలకలూరిపేటలో ఓ క్వారీ యజమానిని బెదిరించి మాజీ మంత్రి రజని 2 కోట్లు తీసుకున్నారని విజిలెన్స్ రిపోర్ట్ తేల్చింది. గుంటూరు జిల్లా విజిలెన్స్ ఎస్పీ ఐపీఎస్ అధికారి జాషువా.. రజని పిఏలు చెరో 10 లక్షలు చొప్పున తీసుకున్నారని ఆరోపించింది. రెండు కోట్లు ఇస్తారా లేక 50 కోట్ల రూపాయల ఫైన్ పడేట్లుగా విజిలెన్స్ కేసులు బుక్ చేయించాలా అని అప్పటి గుంటూరు జిల్లా విజిలెన్స్ ఎస్పీ జాషువా బెదిరించారని నివేదికలో మెన్షన్ చేశారు అధికారులు. వీరందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది విజిలెన్స్ విభాగంపల్నాడు జిల్లా యడ్లపాడులోని ఓ స్టోన్‌క్రషర్ యజమానులను బెదిరించి మాజీ మంత్రి విడదల రజని, ఐపీఎస్ అధికారి పల్లె జాషువా రూ.2.20 కోట్లు అక్రమంగా వసూలు చేసినట్లు చెబుతోంది విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్. అందులో రూ.2 కోట్లు విడదల రజని, రూ.10 లక్షలు జాషువా, మరో రూ.10 లక్షలు రజని పీఏ తీసుకున్నట్లు నిర్ధారించింది. వీరందరిపైనా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, జాషువాపై ఆల్ ఇండియా సర్వీస్ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. చిలకలూరిపేటలో జగనన్న కాలనీలకు సేకరించిన భూములకు చెందిన రైతుల నుంచి కోటి 16 లక్షల రూపాయల కమిషన్ తీసుకున్నారని విడదల రజనిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ బాగోతం బయటపడగానే సర్దుకున్న మాజీ మంత్రి రైతులకు ఆ మొత్తం తిరిగిచ్చేశారు. దీంతో పోలీసు కేసు నుంచి తప్పించుకున్నారు రజని. ఎన్నికల ముందు చిలకలూరిపేట టికెట్ ఇప్పిస్తానని అప్పటి వైసీపీ ఇన్‌చార్జి మల్లెల రాజేశ్ నాయుడు నుంచి దాదాపు 6 కోట్లు తీసుకున్నారని ఆయన ఆరోపించారు. రాజేశ్‌కు కొంత మొత్తం తిరిగిచ్చినా...ఇంకా డబ్బు రాకపోవడంతో ఆయన చర్యలకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు స్టోన్ క్రషర్ యజమానుల నుంచి డబ్బులు తీసుకున్నారని విజిలెన్స్ ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చింది. ఇలా ఆమెకు వరుస కేసులు..అలిగేషన్స్ తలనొప్పిగా మారాయిపార్టీ అధికారంలో ఉండగా హల్‌చల్ చేసిన మాజీమంత్రి విడదల రజని, అవినీతి వ్యవహారాలతో డిఫెన్స్‌లో పడిపోయారు. కేసులు, అవినీతి ఆరోపణలు చుట్టుముట్టడంతో జంపింగ్‌కు రెడీ అయ్యారన్న టాక్ వినిపించింది. ఆమె జనసేనలో చేరుతారని వార్తలు వచ్చాయి. అంతలోనే విడదల రజినికి మళ్లీ చిలకలూరిపేట నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించింది వైసీపీ అధిష్టానం. అయితే ఇప్పుడు విజిలెన్స్ రిపోర్ట్‌తో ప్రభుత్వం చర్యలకు సిద్ధమవుతోన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇలా వరుస కేసులు ఆమెను చుట్టు ముట్టే అవకాశం కనిపిస్తోంది.

## పర్యాటకానికి ఊతమిచ్చేనా

**విజయవాడ :** ఏపీ నూతన టూరిజం పాలసీని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా కొత్త టూరిజం పాలసీని అమల్లోకి తెస్తున్నట్లు స్పష్టం చేసింది. సరైన ప్రోత్సాహం, నిధుల కేటాయింపుతో టూరిజాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళొచ్చన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.రాష్ట్రానికి ఆదాయాన్ని తెచ్చే శాఖల్లో టూరిజం ఒకటి. సరైన మౌలిక సదుపాయాలు కల్పిస్తే టూరిజం నుంచి అధిక ఆదాయం పొందవచ్చనేదానికి కేరళ ఒక ఉదాహరణ నిలుస్తోంది. ఆ రాష్ట్ర ఆదాయంలో టూరిజంకు ప్రత్యేక స్థానం ఉంది. అలాగే ఆంధ్రప్రదేశ్ లో సైతం టూరిజం అభివృద్ధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. దేశంలోనే ప్రసిద్ధ చెందిన ఆలయాలు, బీచ్ లు, టూరిస్ట్ ప్రదేశాలు ఏపీ కేంద్రంగా ఉంది. అయితే సరైన ప్రోత్సాహం లేక పర్యాటక అభివృద్ధికి నోచుకోవడంలేదు. గత ప్రభుత్వాలు సంక్షేమంపై దృష్టి పెట్టి, టూరిజాన్ని నిర్లక్ష్యం చేశాయనేది నిపుణుల అభిప్రాయం. టూరిజాన్ని ఆదాయ మార్గంతో పాటు ఉపాధి కల్పన వనరుగా చూడాలని ప్రభుత్వాలకు సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లో ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుమల, శ్రీశైలం, విశాఖ బీచ్ లు, అరకు లోయ, కోనసీమ అందాలు ఇలా ఎన్నో పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. అయితే అవసరమైన నిధులు కేటాయించి ప్రోత్సహిస్తే.. కేరళ తరహాలో ఏపీ కూడా పర్యాటకంలో మరింత అభివృద్ధి చెందుతుందనే వాస్తవం. ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది. రానున్న ఐదేళ్లు (2024-29) ఏపీ టూరిజం పాలసీని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పన అంశాలే లక్ష్యంగా నూతన టూరిజం పాలసీని అమల్లోకి తెస్తున్నట్లు స్పష్టం చేసింది. ఏపీలో పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించి మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా నూతన పాలసీ ఉంటుందని పేర్కొంది.ఎకో టూరిజం, క్రూయిజ్ టూరిజం, బీచ్ సర్క్యూట్లు, బ్యాక్ వాటర్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు నూతన పాలసీ అనువుగా ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఈ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు పర్యాటక పాలసీ ఉంటుందని తెలిపింది. పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించడం, పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయడం, విదేశీ టూరిస్టులను ఆకర్షించేందుకు నూతన పాలసీని రూపొందించింది.విశాఖపట్నం, అరకు వ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో ఏడు యాంకర్ హబ్ లు ఏర్పాటు చేయబోతున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఇటీవల తెలిపారు. అమరావతి-నాగార్జున కొండ, విశాఖపట్నం- తొట్లకొండ ప్రాంతాల్లో బుద్ధిస్ట్ సర్క్యూట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, శైవక్షేత్రాలు ఆలయాలను కలిపేలా 10 సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తామన్నారు. కోస్టల్ టూరిజం సర్క్యూట్ లో భాగంగా విశాఖ, కాకినాడ, శ్రీకాకుళం, నెల్లూరు, మచిలీపట్నం ప్రాంతాల్లో ఐదు బీచ్ సర్క్యూట్ లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రివర్ టూరిజం సర్క్యూట్, 2 క్రూయిజ్ టూరిజం సర్క్యూట్ లను అభివృద్ధి చేస్తామన్నారు. శ్రీకాకుళం-విశాఖ, తూర్పుగోదావరి- గుంటూరు, కర్నూలు- నెల్లూరులలో ఎకో టూరిజం సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్ లో టూరిజం అభివృద్ధి మరిన్ని అవకాశాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. సుదీర్ఘమైన సముద్ర తీరం, పచ్చని వాతావరణం, ప్రముఖ ఆలయాలు,నదుల్లో బోటింగ్, ఇతర రాష్ట్రాలు దేశాలతో సులభమైన కనెక్టివిటీ.. ఇలా టూరిజానికి అనుకూలమైన ఎన్నో అంశాలు ఏపీలో ఉన్నాయి. వీటన్నింటికీ ప్రభుత్వ ప్రోత్సాహం, నిధుల కేటాయింపు ఉంటే ఏపీలో టూరిజం మరో అడుగు ముందుకు వేస్తుం?దని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## విద్యాదీవెన పథకానికి
# గ్రీన్ సిగ్నల్

**నెల్లూరు :** ఏపీలో రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది.వైసీపీ ప్రభుత్వంలో రద్దు చేసిన పథకాలను త్వరలో పునరుద్ధరించేందుకు సిద్ధమవుతోంది. దళితులకు రద్దు చేసిన పథకాలను పునరుద్ధరించనున్నట్టు మంత్రి డోలా బాలవీరాంజనేయులు ప్రకటించారు.రాష్ట్రంలో ఎస్సీ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన వారికి అందిస్తామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటినీ తిరిగి పునరుద్ధరిస్తామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. గత ప్రభుత్వం కమిటీ హాల్స్ ను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించారని, రాష్ట్ర వ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్స్ ను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని క్రిస్టియన్స్ అందరికీ క్రిస్మస్ కానుక అందిస్తామన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన పథకాన్ని కూడా పునరుద్ధరిస్తామన్నారు. రాష్ట్రంలో రూ. 340 కోట్లతో నూతన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను నిర్మిస్తామన్నారు.. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా డిసెంబర్, జనవరి నెలలోనే రుణాలు అందిస్తామన్నారు.గత ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ని మూడు ముక్కలు చేసి నిధులు అందివ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. లిడ్ కాప్ కు నిధులు అందించి రుణాలు అందిస్తామన్నారు. విజయవాడ ఆటోనగర్ లో విలువైన భూములను అన్యాక్రాంతం చేశారని, అక్కడ పిపిపి మోడల్ లో వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్స్ రిపేరుకు రూ.140 కోట్లు కేటాయించినట్టు తెలిపారు.ఐదు నెలల పాలనలో హాస్టల్ విద్యార్థులకు కార్పొరేట్ వైద్యం అందించి, వారి ఆరోగ్యానికి కాపాడే చర్యలు తీసుకున్నట్టు వివరించారు. అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయిస్తే గత ప్రభుత్వం స్థలాన్ని మార్చి విజయవాడ స్వరాజ్ మైదానంలో ఆ విగ్రహం పెట్టారన్నారు.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాజెక్టుకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న హాల్స్, తదితర పనులను పూర్తి చేస్తామన్నారు.. విజయవాడ నగరంలో ఉన్న హాస్టల్స్ రిపేర్ కి రూ. 42 లక్షల నిధులు కేటాయించామన్నారు.ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన హాస్టల్ బకాయిలను కూడా చెల్లించకుండా విద్యార్థులను పట్టించుకోలేదని, విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా డిసెంబర్ నెలలోనే బకాయిలు చెల్లిస్తామన్నారు. నాణ్యతతో కూడిన యూనిఫామ్స్, బ్యాగులను పాఠశాలలు ప్రారంభానికి ముందే విద్యార్థులకు అందిస్తామన్నారు.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతోపాటు శానిటేషన్ కి అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు.. రాబోయే కాలంలో సాంఘిక సంక్షేమ శాఖ లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తామన్నారు.

# తమ్ముళ్ల గుప్పిట్లోనే మద్యం దుకాణాలు

**గుంటూరు :** ఏపీలో ప్రైవేట్ మద్యం దుకాణాలు వేలంలో కేటాయించి రెండు నెలలు దాటుతున్న ఇంకా పలు ప్రాంతాల్లో దుకాణాలు తెరుచుకోలేదు. ప్రతి నియోజక వర్గంలో స్థానిక నాయకులే ప్రైవేట్ మద్యం దుకాణాల్లో వ్యాపారాన్ని చేజిక్కించుకున్నారు. లాటరీలో దుకాణాలు వచ్చినా వ్యాపారాలు మాత్రం చేయనివ్వడం లేదు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం పాలసీ వివాదాస్పదంగా మారింది. అక్టోబర్ 16 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలు ప్రారంభమైనా ఇంకా పలు ప్రాంతాల్లో దుకానాలు తెరుచుకోలేదు. రాజకీయ మాటున మద్యం దుకాణాలను స్థానిక నాయకుల గుప్పెట్లోకి వెళ్లిపోయాయి. పేరుకు లాటరీలో మద్యం దుకాణాలు కేటాయింపు జరిగినా వ్యాపారాలు మాత్రం స్థానిక నాయకులే నిర్ణయిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీ రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులకు కాసులు కురిపిస్తోంది. మద్యం వ్యాపారం లాటరీల కేటాయింపులో పారదర్శకంగా జరిగినట్టు కనిపిస్తున్నా వ్యాపారాలు మాత్రం నియోజక వర్గాల వారీగా ప్రజాప్రతినిధుల అనుచరుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో ఇంకా దుకాణాలు తెరుచుకోలేదు.కర్నూలు ప్రాంతానికి చెందిన ఓ మద్యం డిస్టిలరీ కంపెనీ తరపున ఏలూరు జిల్లాలో దుకాణాలకు టెండర్లు వేశారు. లాటరీలో ఆ సంస్థకు నాలుగు దుకాణాలు దక్కాయి. రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చి తమ నియోజక వర్గంలో మద్యం వ్యాపారం చేయడమేమిటని స్థానిక నాయకుడు ఆగ్రహం వ్యక్తం చేయడంతో సీమ వ్యాపారులు వెనక్కి తగ్గారు. ఈ క్రమంలో మద్యం వ్యాపారంలో భారీ ఆదాయాన్ని ఆశించిన కొందరు వ్యక్తులు ఏలూరు జిల్లాలో లాటరీ దక్కించుకున్న కర్నూలు సంస్థతో కోట్ల రుపాయలు చెల్లించి వ్యాపార ఒప్పందాలు చేసుకున్నారువిజయవాడకు చెందిన అధికార పార్టీ నాయకుడి సిఫార్సుతో వ్యాపారం చేసేందుకు రెడీ అయ్యారు. స్థానికేతరులు ఎవ్వరు తన నియోజక వర్గంలో మద్యం వ్యాపారం చేయడానికి వీల్లేదని స్థానిక నాయకుడు తెగేసి చెప్పడంతో విజయవాడ వ్యాపారులు బిత్తర పోయారు. తమ డబ్బు తమకు ఇవ్వాలని కర్నూలు వ్యాపారుల్ని అడిగినా ఫలితం లేకపోయిందని చెబుతున్నారు. ఒప్పందాలు చేసుకునే సమయంలో ఏలూరులో ఉన్న పరిస్థితిని కర్నూలు వ్యాపారులు దాచి పెట్టడంతో డబ్బులు పెట్టిన వాళ్లు ఇరుక్కుపోయారు. లైసెన్స్‌లు వచ్చి రెండు నెలలు దాటుతున్నా ఈ వివాదం కొలిక్కి రాలేదు.ఓ మీడియా సంస్థ యజమానికి అనంతపురంలో మద్యం దుకాణాలు లాటరీలో దక్కాయి. అయితే తమ జిల్లాలో బయటి వ్యక్తులు వ్యాపారం చేయడానికి వీల్లేదని స్థానిక యువ నాయకుడు ఆదేశించడంతో ముఖ్యమైన వ్యక్తులతో సిఫార్సులు చేయించడంతో, జిల్లాలో అడుగుపెడితే తీవ్ర పర్యావసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అవతలి నుంచి హెచ్చరికలు వచ్చినట్టు సమాచారం. తమ జిల్లాలో మద్యం వ్యాపారంలో తమను నమ్ముకున్న వాళ్లే చేస్తారని తేల్చి చెప్పడంతో మౌనంగా ఉండిపోయినట్టు తెలుస్తోంది.మద్యం దుకాణాలను లాటరీలో దక్కించుకున్న వారు ఎంతటి వారైనా , రాజకీయ నేపథ్యం , అంగబలం, అర్థబలం ఉన్నా నియోజకవర్గాల్లో ఉన్న సామంత రాజుల వంటి నేతలు చెప్పినట్టే వినాల్సిన ఉంటుంది. లైసెన్స్ వచ్చిన వారు ఏ ఇబ్బందులు లేకుండా అయా ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకోవాలంటే 30శాతం వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెబుతున్నారు. కొన్ని చోట్ల 50శాతం వాటా కూడా వసూలు చేస్తున్నారు. మాట వినకపోతే ఎక్సైజ్ అధికారులతో నయానోభయానో ఒప్పిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయిప్రజాప్రతినిధుల అనుచరులు, సమీప బంధువులు, వ్యక్తిగత సిబ్బంది ఈ తరహా దందాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా లైసెన్సులు వచ్చినా తెరుచుకోని దుకాణాలు పెద్ద సంఖ్యలో ఉన్నట్టు తెలుస్తోంది. స్థానిక నాయకులతో రాజీ కుదిరిన తర్వాత వ్యాపారాలు చేసుకునేందుకు అనుమతిస్తున్నారు.ఏపీలో 2019-24 మధ్య మద్యం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. మద్యం విక్రయాలతో 2024 మార్చి నాటికి రూ.36వేల కోట్లకు పైచిలుకు ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. ఖర్చులు మినహాయించగా దాదాపు రూ.30వేల కోట్లు ఖజానాకు సమకూరాయి. ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దు చేసి వాటి స్థానంలో ప్రైవేట్ దుకాణాలను ఏర్పాటు చేయడంతో పెద్ద ఎత్తున పోటీ ఏర్పడింది.ఫలితంగా ప్రతి నియోజక వర్గంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు వ్యాపారాన్ని తమ గుప్పెట్లోకి తీసుకున్నారు. మద్యం వ్యాపారం, ఇసుక విషయంలో జోక్యం చేసుకోవద్దని పదేపదే ముఖ్యమంత్రి చెబుతున్నా వాటిని నేతలు చెవికి ఎక్కించుకునే పరిస్థితులు లేవు. బెదిరింపులు, బలవంతంగా వాటాలు లాక్కోవడం వంటివి ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఒప్పందాలు కుదిరిన చోట మాత్రమే వ్యాపారాలు సజావుగా సాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

## రాజ్యసభ అభ్యర్థులలో లోకేష్ మార్క్...

**కాకినాడ :** రాష్ట్రంలోని అధికార టీడీపీలో రాజ్యసభ స్థానాల భర్తీ తరువాత లుకలుకలు నెలకొన్నాయి. పార్టీలోని సీనియర్లకు మొండి చెయ్యి దక్కడంపై అసంతృప్తితో ఉన్నారు. టీడీపీ రాజ్యసభ స్థానాన్ని నిన్నకాక మొన్న పార్టీలోకి వచ్చిన సానా సతీష్‌కు కట్టబెట్టడంపై ఆ పార్టీలో నేతలు గరంగరంగా ఉన్నారు. మరోవైపు కొంత మంది నేతలు సానా సతీష్‌పై ఉన్న కేసుల విషయాలను ప్రస్తావిస్తున్నారువైసీపీకి చెందిన బీదా మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ, ఆర్.కృష్ణయ్య తమ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో ఆ రాజ్యసభ స్థానాలను భర్తీ చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీలో ఉన్న బలాబలాలను బట్టి ఈ మూడు స్థానాలు అధికార టీడీపీ కూటమికే వస్తాయి. అందులో భాగంగానే కూటమిలోని మూడు పార్టీల మధ్య చర్చోపచర్చలు అనంతరం టీడీపీ రెండు, బీజేపీకి ఒక స్థానం కేటాయించారు. జనసేనకు రాజ్యసభలో స్థానం దక్కలేదు. దీంతో జనసేన నేత నాగేంద్రబాబుకు రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించేందుకు అంగీకరించారు.కూటమి పార్టీల మధ్య ఒప్పందం కుదరడంతో టీడీపీ నుంచి బీదా మస్తాన్ రావు, సానా సతీష్‌ను, బీజేపీ నుంచి ఆర్.కృష్ణయ్యను రాజ్యసభ అభ్యర్థులుగా ప్రకటించారు. అయితే నాలుగో అభ్యర్థి ఎవరూ లేకపోవడంతో ఈ ముగ్గురు దాదాపుగా ఏకగ్రీవం అయిపోయినట్లే. ఏకగ్రీవం అయినట్లు అధికారికంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటిస్తుంది. అయితే ఈ ముగ్గురులో ఇద్దరు వైసీపీ నుంచి టీడీపీ, బీజేపీలో చేరిన వారికే మళ్లీ టిక్కెట్లు ఇచ్చారు. బీదా మస్తాన్ రావు వైసీపీ నుంచి టీడీపీలో చేరగా, ఆర్. కృష్ణయ్య వైసీపీ నుంచి బీజేపీలో చేరారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన మోపిదేవి వెంకటరమణకు మాత్రం అవకాశం దక్కలేదు. ఆయనకు ఎమ్మెల్సీ ఇస్తారని టీడీపీ వర్గాలు తెలిపాయి.ఇందులో మరో టీడీపీ రాజ్యసభ అభ్యర్థి సానా సతీష్‌పై ఇప్పుడు సర్వత్రా చర్చ జరుగుతోంది. ఆయనకు ఏ ప్రాతిపదిక రాజ్యసభ కట్టబెట్టారని టీడీపీలోని సీనియర్లే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. టీడీపీలో రాజ్యసభ ఆశించిన సీనియర్ నేతలు యనమల రామకృష్ణుడు, కంభంపాటి రామ్మోహన్ రావు, గల్లా జయదేవ్, దేవినేని ఉమామహేశ్వరరావు, వర్ల రామయ్య, అశోక్ గజపతిరాజు, కేఈ కృష్ణమూర్తి వంటి వారికి కాదని? కొత్తగా వచ్చిన సానా సతీష్‌కు రాజ్యసభ టిక్కెట్టు ఇవ్వడంపై టీడీపీ నేతలు గరంగరంగా ఉన్నారు.మరోవైపు గత వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఓటమి చెందుతామని తెలిసి కూడా వర్ల రామయ్య వంటి సీనియర్ నేతతో నామినేషన్ వేయించారు. ఆయన ఆ ఎన్నికల్లో ఓటమి చెందారు. కానీ ఇప్పుడు ఆయనకు ఇవ్వడానికి అవకాశం వచ్చింది. కానీ ఆయన పేరు మాత్రం ఖరారు కాలేదు. ఇక సుజనా చౌదరి, టీజీ వెంకటేష్, సీఎం రమేష్ లాంటి వారు పార్టీ ఫిరాయించి? ఏకంగా రాజ్యసభలో టీడీపీ పక్షాన్ని బీజేపీలో విలీనం చేసిన సమయంలో కూడా టీడీపీ పక్షానే చివరి ఉన్న కనకమేడల రవీంద్ర కుమార్‌కు కూడా టిక్కెట్టు ఇవ్వలేదుసరిగ్గా అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయాల్లో వచ్చిన సానా సతీష్‌కు రాజ్యసభ టిక్కెట్టు వరించడం అందరూ ఆశ్చర్యానికి గురవుతున్నారు. సానా సతీష్ ఎన్నికల ముందు కాకినాడ లోక్‌సభ ఎంపీగా పోటీ చేద్దామనుకున్నారు.

కాకినాడ లోక్‌సభ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో భారీ స్థాయిల్లో బ్యానర్లు, భారీ పోస్టర్లతో హడావుడి చేశాడు. ఆ బ్యానర్లలోనూ, పోస్టర్లలోనూ ఏ పార్టీ అని చెప్పకుండా? టీడీపీ, బీజేపీ, జనసేన మూడు పార్టీ నేతల ఫోటోలు వేసి హల్‌చల్ చేశాడు. టీడీపీ తరపున కాకినాడ ఎంపీ టిక్కెట్టు ఇద్దామనుకున్నారు. కానీ ఈ టికెట్ ను తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కు ఇచ్చారు. దీంతో సానా సతీష్ ఆ ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం నామమాత్రంగానే పని చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కాకినాడ జిల్లా, రాష్ట్రంలోనూ తన హవా కొనసాగించాడు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్‌కు సానా సతీష్ సన్నిహితుడిగా గుర్తింపు పొందాడు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రివర్గం, నామినేటెడ్ పదవులు, టీటీడీ ఛైర్మన్ వంటి కీలకమైన పదవుల విషయంలో లోకేష్ మార్క్ ఉంది. పార్టీ లోపల, పార్టీకి అండదండగా ఉన్న వారి నుంచి ఎంత వ్యతిరేకత వచ్చినప్పటికీ? లోకేష్ పట్టుపడి తన అనుకునేవారికి ఆయా పదవులను వచ్చేటట్టు చేశారన్న చర్చ జోరుగా జరుగుతోంది.ఇందులో భాగంగానే టీటీడీ ఛైర్మన్ పదవి బీఆర్ నాయుడికి, రాజ్యసభ సానా సతీష్‌కు వచ్చాయన్న టాక్ వినిపిస్తోంది. బీఆర్ నాయుడికి టీటీడీ పదవి వచ్చినప్పుడు పార్టీలో పెద్దగా వ్యతిరేకత రాలేదు. కాకపోతే చంద్రబాబు నాయుడు సామాజిక వర్గం నుంచి కొంత మంది మాత్రమే వ్యతిరేకించారు. అందువల్లనే టీటీడీ బోర్డు నియామకం కూడా ఆలస్యంగా జరిగింది.ఇప్పుడు సానా సతీష్‌కు రాజ్యసభ టికెట్ ఇవ్వడంపై పార్టీలోనూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ఇప్పటికే యనమల రామకృష్ణుడు పరోక్షంగా లేఖాస్త్రాం సంధించారు. అలాగే సీనియర్ నేతలు కూడా చంద్రబాబు, లోకేష్ నిర్ణయాలపై విమర్శనాత్మకంగా చర్చించుకుంటున్నారు. గతంలో సానా సతీష్‌కు వ్యతిరేకంగా మీడియాలో పెద్ద కథనాలే వచ్చాయి. అలాంటి వ్యక్తి ఎలా రాజ్యసభ అభ్యర్థిగా ఖరారయ్యారనేది హాట్ టాపిక్ గా మారింది

## లెక్క తేలని 90 లక్షల విలువైన బియ్యం

**విజయవాడ :** మాజీ మంత్రి పేర్నినానిపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమయింది. నాని నిర్వహిస్తున్న గోడౌన్ లో రేషన్ బియ్యం గల్లంతు కావడంపై ఈ కేసు నమోదయింది. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అద్దెకు తీసుకున్న ఈ గోడౌన్ నుంచి 90 లక్షల రూపాయల విలువైన రేషన్ బియ్యం లెక్కలు తేలలేదు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని పౌరసరఫరాల సంస్థ ఎండీ జిలానీ ఆదేశించారు. బియ్యం గల్లంతు అయిన విషయంలో నానిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. నాని 1.80 కోట్ల రూపాయలు జరిమానా చెల్లించడంతో పాటు క్రిమినల్ కేసులను ఎదుర్కొనాల్సి వస్తుందని అధికారులు తెలిపారు. మచిలీపట్నంలో నానికి చెందిన గోదాములో గత ప్రభుత్వ హయాంలో పౌర సరఫరాల శాఖ అద్దెకు తీసుకుని అందులో బియ్యాన్ని ఉంచారు.

నానిపై ఆగ్రహంతో... 2020లో అద్దెకు తీసుకున్న పౌర సరఫరాల శాఖ బస్తాకు ఐదు రూపాయలు చెల్లిస్తుంది. అయితే దాదాపు 90 లక్షల విలువైన బియ్యం మాయం కావడంపై పేర్ని నానిపై క్రిమినల్ కేసులు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. నాని ఏ విషయంలో దొరుకుతారా? అని ఎదురు చూస్తున్న కూటమి సర్కార్ కు బియ్యం మాయమవ్వడం అనువుగా లభించిందని చెబుతున్నారు. నానిపై టీడీపీ నేతలు ఎప్పటి నుంచో గుర్రుగా ఉన్నారు. వైసీపీ నుంచి అధికార ప్రతినిధిగా కాకపోయినా మాజీ మంత్రి గా ఆయన చేసే విమర్శలు నేరుగా చంద్రబాబు, లోకేష్ లతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను కూడా సూటిగా తగులుతున్నాయి. ప్రతిరోజూ మీడియా సమావేశం పెట్టి అధికార పార్టీపై విమర్శలు చేయడం కూడా కూటమి సర్కార్ కు మింగుడు పడలేదు. జనసేన కార్యకర్తలు పలుమార్లు మచిలీపట్నంలోని ఆయన ఇంటిపై దాడికి యత్నించారు. ధర్నాకు దిగారు. అలాంటి నాని పై ఇప్పుడు క్రిమినల్ కేసును నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. పౌరసరఫరాల శాఖ ఎండీ ఫిర్యాదుతో ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయడమే కాకుండా భారీగా జరిమానా కూడా వసూలు చేయాలని నిశ్చయించింది. దీంతో పాటు నానికి చెందిన గోడౌన్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నామని పౌర సరఫరాల శాఖ అధికారులు తె?పారు. క్రిమినల్ చర్యలకు సిఫార్సు చేయడంతో నానిని ఈ కేసులో అరెస్ట్ చేసే అవకాశాలు లేకపోలేదని కొందరు చెబుతున్నారు. మొత్తం మీద మచిలీపట్నం వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి నానిపై క్రిమినల్ కేసు నమోదయి ఆయనను అరెస్ట్ చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# 16 నుంచి ధనుర్మాసం..

**- సుప్రభాత సేవకు బదులు తిరుప్పావై**

**తిరుమల :** తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం ముఖ్యమైన అప్డేట్ ఇచ్చింది. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబరు 16వ తేదీన ప్రారంభం కానున్నట్లు తెలిపింది. ఆరోజు ఉదయం 6.57 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభమవుతాయని పేర్కొంది.ధనుర్మాస ఘడియాల నేపథ్యంలో డిసెంబరు 17వ తేదీ నుంచి స్వామివారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారని టీటీడీ తాజా ప్రకటనలో వెల్లడించింది.. కాగా జనవరి 14న ధనుర్మాస ఘడియలు ముగియనున్నాయి.ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వ పత్రాలతో సహస్ర నామార్చన చేస్తారు. శ్రీవిల్లి పుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష నైవేద్యాలుగా దోశ, బెల్లం దోశ, సుండలు, సీరా, పొంగల్ వంటి ప్రసాదాలను నివేదిస్తారని టీటీడీ తెలిపింది.పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. కావున ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.12 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరు. ఈమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు.ఆళ్వార్ దివ్యప్రబంధంలో తిరుప్పావై ఒక భాగం. తమిళ సాహిత్యంలో దీనికి విశేష ప్రాచుర్యం ఉంది. శ్రీవారి ఆలయంలో నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకు ఒకటి వంతున అర్చకులు నివేదిస్తారు. ఈ సందర్భంలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామివారికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది.

### 12న తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి:

తిరుమలలో జరిగే ఉత్సవాల్లో అత్యంత ప్రముఖమైన చక్రతీర్థ ముక్కోటి ఈనెల 12వ తేదీన ఘనంగా జరుగనుంది. పౌరాణిక నేపథ్యంలో తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వెలసివున్న శేషగిరులమీద దక్షిణభాగంలో కొన్ని మైళ్ల దూరంలో మహా పవిత్రతీర్థమగు చక్ర తీర్థం వెలసివుంది. ప్రతి ఏడాది కార్తీక మాసం శుద్ధద్వాదశినాడు ఈ చక్రతీర్థ ముక్కోటి తిరుమలలో జరుగుతుంది.ఆరోజున స్వామివారికి ప్రాతఃకాల, మధ్యాహ్న ఆరాధనలు పూర్తి చేశారు. ఆ తరువాత అర్చకులు, పరిచారకులు, ఉద్యోగులు, భక్తులు, యాత్రికులు మంగళవాయిద్యాలతో స్వామివారు ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థానికి వెళతారు. చక్రతీర్థంలో వెలసివున్న శ్రీ చక్రత్తాళ్వారు వారికి, నరసింహస్వామివారికి, ఆంజనేయస్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం, ఆరాధన చేస్తారు. హారతి నివేదించిన అనంతరం తిరిగి శ్రీవారి ఆలయానికి చేరుకుంటారు.వరాహ పూరాణ నేపథ్యంలో తిరుమలలోని శేషగిరులలో వెలసివున్న 66కోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైనవిగా చెప్పబడే సప్త తీర్థాలలో చక్రతీర్థము కూడా ఒకటిగా భాసిల్లుతోంది.

## ఉద్యోగుల డ్రెస్సుపై నేమ్ బోర్డు

**తిరుమల :** తిరుమలకు వెళ్తున్నారా.. అయితే ఈ కొత్త రూల్ గురించి తెలుసుకోండి. శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అన్ని చర్యలు చేపడుతున్న టీటీడీ మరో కొత్త రూల్ ప్రవేశపెట్టింది. ఈ రూల్ తో భక్తులకు మెరుగైన సేవలు అందించడమే టీటీడీ లక్ష్యంగా కనిపిస్తోంది. టీటీడీ ఛైర్మన్ గా నియమితులైన బీఆర్ నాయుడు మరో కొత్త రూల్ ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. ఇంతకు ఆ రూల్ ఏమిటి? అసలు ఈ రూల్ తో భక్తులకు ఏమేర మంచి చేకూరనుందో తెలుసుకుందాం. కలియుగ వైకుంఠం శ్రీ శ్రీనివాసుడి దర్శనార్థం దేశ విదేశాల నుండి తిరుమలకు భక్తులు వస్తుంటారు. అటువంటి భక్తులు ప్రధాన ఎదుర్కొంటున్న సమస్యలపై టీటీడీ కొత్త ఛైర్మన్ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో కొత్త రూల్ ప్రవేశపెడుతున్నట్లు స్వయంగా ఛైర్మన్ వెల్లడించారు. కొందరు టీటీడీ ఉద్యోగులు భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించే ఉద్యోగులపై చర్యలకు వెనుకాడబోనని ఛైర్మన్ తెలిపారు.భక్తులకు అసౌకర్యం కలిగించే టీటీడీ ఉద్యోగులను గుర్తు పట్టేందుకు ఉద్యోగుల దుస్తులపై త్వరలోనే నేమ్ బ్యాడ్జ్ ఏర్పాటు చేయాలని టీటీడీ భావిస్తోంది. ఎందుకంటే కొందరు ఉద్యోగులు భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని, అటువంటి వారిని గుర్తించేందుకు టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నేమ్ బ్యాడ్జ్ ఇవ్వడం ద్వారా భక్తుల పట్ల అమర్యాదగా వ్యవహరించిన వారిని గుర్తించే అవకాశం ఉంటుంది.శ్రీనివాసుని దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల పట్ల బాధ్యతాయుతంగా, అంకితభావంతో టీటీడీ ఉద్యోగులు ప్రవర్తించేందుకు ఈ బ్యాడ్జ్ విధానం ఉపయోగకరంగా ఉంటుందని టీటీడీ పాలకమండలి భావిస్తోంది. టీటీడీ అన్ని విభాగాల్లో పనిచేసే ప్రతీ ఉద్యోగికి ఈ నేమ్ బ్యాడ్జ్ త్వరలోనే ఇచ్చేందుకు టీటీడీ ప్రయత్నం చేస్తోంది.ఈ రూల్ అమల్లోకి వస్తే, ఎవరైనా టీటీడీ ఉద్యోగి అమర్యాదగా ప్రవర్తిస్తే, మీరు ఆ నేమ్ బ్యాడ్జీ ద్వారా అతని వివరాలతో నేరుగా టీటీడీకి ఫిర్యాదు చేయవచ్చు. ఈ పద్ధతి ద్వారా భక్తులకు మెరుగైన సేవలను టీటీడీ ఉద్యోగులు కూడా అందించే వీలుంటుంది. అందుకే తిరుమలలో కొత్తగా అమలయ్యే ఈ రూల్ గురించి మీరు తెలుసుకోవాల్సిందే.

## కారు దగ్ధం మావోయిస్టుల పని కాదు.
# కలప స్మగ్లర్ల పని

**అల్లూరి** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని సరివేల గ్రామం వద్ద మంగళవారం తెల్లవారుజామున కారు ధగ్ధం అయిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ కేసు మలుపు తిరిగింది.ఎటపాక గ్రామానికి చెందిన కార్పెంటర్ గుంటుపల్లి మనోజ్, గణేష్ అనే వ్యక్తులు నెల్లిపాక నుండి కారు (ఏ పి 20 ఏ ఈ 5258)ని తీసుకుని చింతూరు మండలం లోని పేగ గ్రామం లో టేకు కలప కోసం వెళ్లి సుమారు 5 దుంగలను వేసుకొని తిరుగు ప్రయాణం లో సరివేల గ్రామం దాటిన తర్వాత కారుని ఆపారు.

దానిలో సీసాల్లో వున్న పెట్రోల్ లీకు అయ్యి బగ్గుమని మంటలు లే?చి వాహనం ధగ్ధం అయింది. ఈ ప్రమాదం లో కలప స్మగ్లర్ కు కూడా గాయాలైనట్టు తెలిసింది. దగ్ధమైన కారు చాసిస్ నెంబర్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. విషయం గురించి చింతూర్ సిఐ దుర్గప్రసాద్ ను వివరణ కోరగా కారు దగ్ధం చేసింది మావోయిస్టులు కాదని ఇంకా దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని అన్నారు.



## మీడియాకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన

# సాయిపల్లవి

అగ్ర కథానాయిక సాయి పల్లవి గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ప్రేమమ్, ఫిదా, గార్గి సినిమాలతో తనకంటూ స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్‌గా అమరన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ భామ.. ప్రస్తుతం నాగ చైతన్యతో తండేల్ అనే సినిమా చేస్తుంది. అయితే సాయి పల్లవి వెజిటేరియన్ అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే చాలా ఇంటర్వ్యూలో ఈ విషయం గురించి ప్రసావించింది. అయితే తాజాగా బాలీవుడ్ రామాయణం సినిమా కోసం సాయి పల్లవి నాన్ వెజ్ మానేస్తుందంటూ తమిళ మీడియా ఒక కథనం ప్రచురించింది. దీంతో ఈ విషయం వివాదం అవ్వగా.. దీనిపై సాయి పల్లవి స్పందిస్తూ.. మీడియాకు వార్నింగ్ ఇచ్చింది. తమిళ అగ్ర మీడియా రామాయణ్ సినిమా గురించి రాస్తూ.. "సాయి పల్లవి ఇప్పుడు బాలీవుడ్‌లో రామాయణం అనే ప్రాజెక్ట్‌లో నటించబోతుంది. దీనికోసం షూటింగ్ ముగిసే వరకు ఎలాంటి నాన్ వెజ్ ముట్టుకోకుడదని తాను నిర్ణయించుకున్నట్లు తెలిపింది.

అలాగే మంసాహారం తినకుండ విదేశాలకు వెళ్లినప్పుడు తనతో పాటు చెఫ్‌ను కూడా వెంట తీసుకువెళుతుంది. ఈ చెఫ్ సాయిపల్లవి కోసం వెజ్ డిన్నర్ తయారు చేస్తారు" అంటూ రాసుకోచ్చింది. అయితే దీనిపై ఘాటుగా స్పందించింది సాయి పల్లవి చాలా సార్లు, దాదాపు ప్రతిసారి.. నా మీద వచ్చే పుకార్లు లేదా తప్పుడు వార్తలను పట్టించుకోను. ఈ విషయం దేవునికి కూడా తెలుసు. ముఖ్యంగా నా సినిమా రిలీజ్‌లు, అనౌన్స్‌మెంట్‌లు వచ్చినప్పుడు ఇలాంటివి ఎక్కువగా వ్యాపిస్తాయి. అయితే ప్రతిసారి ఇలా అవుతుంటే మాత్రం స్పందించక తప్పదు. నెక్స్ట్ టైం ఇలాంటి తప్పుడు వార్తలను అగ్ర మీడియాలు కానీ వాటికి చెందిన సోషల్ మీడియా పేజీలు కానీ ప్రచురిస్తే నా తరపు నుంచి చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది అంటూ సాయి పల్లవి రాసుకోచ్చింది.

## వివాహబంధంతో ఒక్కటైన

# కీర్తిసురేశ్ -ఆంథోని తటిల్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ బ్యూటీ కీర్తిసురేశ్ –ఆంథోని తటిల్ వివాహబంధంతో ఒక్కటయ్యారు. సౌతిండియా సంప్రదాయ పద్దతిలో కీర్తిసురేశ్ మెడలో మూడు ముళ్లు వేశాడు ఆంథోని తటిల్. కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న కీర్తిసురేశ్ దంపతులకు కుటుంబసభ్యులు, ఇండస్ట్రీ ప్రముఖులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సంప్రదాయ వస్త్రధారణలో వధూవరులిద్దరు మెరిసిపోయారు. కొత్త జీవితాన్ని మొదలుపెడుతున్న క్షణాలకు సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. హ్యాష్‌ట్యాగ్ జత చేసింది కీర్తిసురేశ్. బాలీవుడ్ నటుడు వరుణ్ ధవన్‌తో కలిసి కీర్తిసురేశ్ నటిస్తోన్న బేబిజాన్ సినిమా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. కీర్తిసురేశ్‌కు ఇది హిందీలో తొలి సినిమా.



## నేను ఎక్కడికీ వెళ్లినా శాఖాహారినే : సాయిపల్లవి



ప్రేమమ్, ఫిదా సినిమాలతో సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసింది కోలీవుడ్ భామ సాయిపల్లవి. తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఈ భామ శ్యామ్ సింగరాయ్ సినిమాతో హిందీలో కూడా ఎంట్రీ ఇచ్చింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న సాయిపల్లవి ఓ సినిమా షూటింగ్ సందర్భంగా జపాన్‌లో తనకెదురైన ఓ సంఘటనను అందరితో షేర్ చేసుకుంది. చిట్‌చాట్‌లో సాయిపల్లవి మాట్లాడుతూ.. జపాన్‌లో ఒక నెలపాటు షూటింగ్ చేశా. అక్కడ శాఖాహారం దొరకలేదు. శాఖాహారంలో కూడా చికెన్ బ్రాత్ వాటర్‌తో వండారా..? అయితే నేను తినను ఫర్వాలేదన్నా.. ఎందుకంటే ఒక జంతువు చంపి తినడంలో వచ్చే ఆరోగ్యం నాకొద్దనిపిస్తుంది. అందుకే నేనెప్పటికీ శాఖాహారినే. నేనెక్కడికెళ్లినా శాఖాహారినే. ఓ జీవి చనిపోతే నేను తట్టుకోలేనంది. ఇంకో వ్యక్తిని హర్ట్ చేయడం.. పబ్లిక్‌గా ఇబ్బంది పెట్టానంటే నాకు నేను వెళ్లి ఏం అనుకోకండి అని చెప్తా. నాకు ఎక్కడినుంచి వచ్చిందో తెలియదు. నా ఎమోషన్స్ విషయంలో ఎప్పుడూ కాంప్రమైజ్ అవ్వను. రోజూ మెడిటేషన్ చేయకపోతే కొంచెం అన్‌బ్యాలెన్స్ (అసమతుల్యం)గా ఉన్నట్టు అనిపిస్తుందంటూ చెప్పుకొచ్చింది. ఇటీవలే అమరన్‌తో గ్రాండ్ సక్సెస్ అందుకున్న సాయిపల్లవి ప్రస్తుతం నాగచైతన్యతో తండేల్ సినిమాలో నటిస్తోంది. ఈ మూవీ 2025 ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## అమ్మతో హ్యాపీనెస్

# మార్నింగ్



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటించిన మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్2. సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన ఈ మూవీ డిసెంబర్ 5న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. ఓపెనింగ్ డే నుంచి నేటి వరకు వసూళ్ల వర్షంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఈ చిత్రం కేవలం 7 రోజుల్లోనే రూ.1000 కోట్ల క్లబ్‌లోకి ఎంటరై రికార్డ్ వసూళ్లతో బాక్సాఫీస్‌పై దండయాత్ర చేస్తోంది. ఈ నేపథ్యంలో విజయోత్సవాల్లో పాల్గొనేందుకు అల్లు అర్జున్ టీం ఢిల్లీకి పయనమైంది. ఈ సందర్భంగా గురువారం ఉదయాన్నే తన తల్లి నిర్మలతో కలిసి ఉన్న ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు బన్నీ. ఎంత అందమైన ఉదయం.. బిగ్ డే.. అందమైన ప్రారంభం.. అంటూ క్యాప్షన్ ఇచ్చాడు. అద్భుతమైన విజయాన్ని అందుకున్న కొడుకును చూసి నిర్మల గర్వంగా ఫీలవుతూ సంతోషంలో కనిపించగా.. మరోవైపు తన తల్లిని చూసి ఆనందంలో మునిగిపోయాడు బన్నీ. ఇప్పుడీ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో వచ్చిన సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.

# వైరల్‌గా మంచులక్ష్మి పోస్ట్



మంచు లక్ష్మి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ.. సందేశాత్మక పోస్ట్‌లు పెడుతుంటారు. వృత్తి, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విశేషాలను ఎప్పటికప్పుడు నెటిజన్లతో పంచుకుంటూ ఉంటారు. అయితే, ప్రస్తుతం మంచు కుటుంబంలో తీవ్ర గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ పరిణామాల వేళ మంచు లక్ష్మి పెడుతున్న పోస్ట్‌లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. నిన్న తన కుమార్తె నిర్వాణ నవ్వులు చిందిస్తున్న వీడియో షేర్ చేస్తూ.. పీస్ అని క్యాప్షన్ ఇచ్చిన మంచు లక్ష్మి.. ఇవాళ ఓ మోటివేషన్ కొటేషన్ పంచుకున్నారు. 'ఈ ప్రపంచంలో ఏదీ మనది కానప్పుడు.. ఏదో కోల్పోతావనే భయం నీకెందుకు' అంటూ ఓ రచయిత రాసిన సందేశం షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.


## ముఫసాలో

# సత్యదేవ్ వాయిస్



హాలీవుడ్ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ ది లయన్ కింగ్‌కు ప్రీక్వెల్‌గా వస్తోంది ముఫాసా: ది లయన్ కింగ్. అకాడమీ అవార్డ్ విజేత బేరీ జెంకిన్స్ దర్శకత్వం వహించిన ఈ మూవీ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా సందడి చేయనుంది. ఈ సినిమాలో వన్ ఆఫ్ కీ రోల్ టాకా (సింహం) పాత్రకు సత్యదేవ్ వాయిస్ ఓవర్ అందించాడు. బ్రతికిపోయాం.. మనల్ని కాపాడింది నేనే.. టాకా పాత్రకు వాయిస్ ఓవర్ అందించిన వీడియోను సత్యదేవ్ షేర్ చేశాడు.

అంతేకాదు ముఫాసా ది లయన్ కింగ్ సినిమాకు పనిచేయడం పట్ల తన ఎక్జయిట్‌మెంట్‌ను అందరితో షేర్ చేసుకున్నాడు. నాకు లయన్ కింగ్ అంటే చాలా ఇష్టం. ఎప్పుడూ ఆ సినిమా చూసినప్పుడల్లా.. అందులో ఏదో ఒక పాత్రకు నేను వాయిస్ ఇవ్వాలని అనుకునేవాడిని. యానిమేషన్ సినిమాకు ఎప్పుడూ వాయిస్ ఇవ్వలేదు. కానీ తొలిసారి ఇచ్చాను. చాలా సంతోషంగా ఉంది.. అంటూ షేర్ చేసిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీ తెలుగు వెర్షన్‌లో ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు వాయిస్ అందించాడని తెలిసిందే. హిందీ వెర్షన్‌లో ముఫాసా పాత్రకు బాలీవుడ్ యాక్టర్ షారుఖ్ ఖాన్ వాయిస్ ఓవర్ అందించాడు.



## నయనతారకు మద్రాసు హైకోర్టు నోటీసులు

'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార, తమిళ స్టార్ నటుడు ధనుష్ మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ ధనుష్ ఇటీవలే మద్రాసు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్స్‌పై దావా వేశారు. దీనిపై తాజాగా మద్రాసు హైకోర్టు విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై జనవరి 8వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు నయన్ దంపతులతోపాటు నెట్‌ఫ్లిక్స్‌కు నోటీసులు జారీ చేసింది. విఘ్నేష్ దర్శకత్వంలో వహించిన 'నానుమ్ రౌడీ దాన్'(2016) సినిమా నయన్ జీవితంలో కీలకం. ఆ సినిమా సమయంలోనే వారిద్దరూ ప్రేమలో పడ్డారు. అందుకే అందులోని సన్నివేశాలను, పాటలను డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో.. దానికి సంబంధించిన ఎన్‌వోసీ(అనుమతి పత్రం) కోసం ఆ చిత్ర నిర్మాతైన హీరో ధనుష్‌ని డాక్యుమెంటరీ మేకర్స్ సంప్రదించారు.

రెండేళ్లపాటు పోరాడినా ధనుష్ మాత్రం అందుకు అనుమతి ఇవ్వలేదు. డాక్యుమెంటరీ స్ట్రీమింగ్‌కి వస్తున్న నేపథ్యంలో రీసెంట్‌గా ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్‌లో 'నానుమ్ రౌడీ దాన్' సినిమాలోని మూడు సెకన్ల క్లిప్స్ ఉండటంతో, అందుకు నష్టపరిహారంగా 10కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తూ నయనతార టీమ్‌కు ధనుష్ లీగల్ నోటీసులు పంపారు. దాంతో మనసు నొచ్చుకున్న నయనతార.. ధనుష్‌కు భారీ లెటర్‌ని రాసింది. ఇందులో ఆయనపై తీవ్ర విమర్శలు చేసింది. దీంతో ఆగ్రహించిన ధనుష్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు నయన్ దంపతులపై దావా వేశారు.

# 20న ప్రేక్షకుల ముందుకు ఉపేంద్ర

వినూత్న కథాంశాలను ఎంచుకొని సినిమాలు చేస్తుంటారు కన్నడ అగ్రనటుడు ఉపేంద్ర. ఆయన పోషించే పాత్రలు కూడా విలక్షణంగా అనిపిస్తాయి. ఈ నేపథ్యంలో ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న పీరియాడిక్ ఫాంటసీ చిత్రం 'యూఐ'పై ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. లహరి ఫిల్మ్స్ పతాకంపై జి.మనోహరన్, కేపీ శ్రీకాంత్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకురానుంది. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నది. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తయింది. యూ/ఏ సర్టిఫికెట్ లభించింది.

చాలా విరామం తర్వాత ఉపేంద్ర దర్శకత్వం వస్తున్న ఈ సినిమాలో ఎన్నో సర్‌ప్రైజ్‌లుంటాయని మేకర్స్ తెలిపారు. సమకాలీన సమాజంలోని సంఘటనలతో పాటు భవిష్యత్తు భారతంలోని సమస్యలను కథాంశంగా తీసుకొని తనదైన శైలిలో ఉపేంద్ర ఈ సినిమాను తెరకెక్కించారని, కొంతభాగం కథ 2040లో నడుస్తుందని, విజువల్స్ అబ్బురపరుస్తాయని చిత్ర బృందం పేర్కొంది. రీష్మా నానయ్య, మురళీశర్మ, సన్నీ లియోన్, నిధి సుబ్బయ్య తదితరులు ఈ చిత్రలో నటించారు.

